News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :231 | ఖమ్మం | ఆదివారం, అక్టోబర్ 6, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# కాకా మార్గంలోనే మా అడుగులు..

## నాడు కాంగ్రెస్ పార్టీ ఆఫీసు కోసం సొంత ఇంటినే ఇచ్చేసిండు: సీఎం రేవంత్ రెడ్డి






- 80 వేల మంది పేదోళ్లకు ఇండ్లు ఇచ్చిన మహనీయుడు
- జి.వెంకటస్వామి 95వ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్
- కాకా ఆలోచనలు, ఆశయాలకు మనమంతా వారసులం
- రాష్ట్రాభివృద్ధిలో ఆయన కుటుంబ సహకారం తీసుకుంటామని వెల్లడి

హైదరాబాద్, పేదల సంక్షేమం కోసం తుదిశ్వాస వరకు కాకా జి.వెంకటస్వామి కృషి చేశారని, ఆయన మార్గంలోనే తాము అడుగులు వేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నిలువ నీడ లేనివారికి ఇండ్లు ఇచ్చిన పేదల పక్షపాతి కాకా అని కొనియాడారు. రాష్ట్రాభివృద్ధిలో కాకా కుటుంబం నుంచి సంపూర్ణ సహకారం తీసుకుంటామని చెప్పారు. "పేదలకు సేవ చేయాలన్న కాకా ఆలోచనలకు, ఆశయాలకు మనమందరం వారసులం. ఆయన ఆలోచనలతోనే ప్రభుత్వం నడుస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాల్లో కాకా కుటుంబసభ్యుల పాత్ర ప్రముఖంగా, క్రియాశీలకంగా ఉంటుంది" అని సీఎం తెలిపారు. కేంద్ర మాజీ మంత్రి వెంకటస్వామి (కాకా) 95వ జయంతి వేడుకలను శనివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించింది. ఇందులో సీఎం రేవంత్‌రెడ్డి చీఫ్ గెస్ట్‌గా పాల్గొన్నారు. కాకా చిత్ర పటం వద్ద పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. "కాకా అంటే ప్రజల ఆస్తి. పేదోళ్ల ధైర్యం. నిలువ నీడలేనివారికి అండగా నిలబడిన మహామనిషి ఆయన" అని తెలిపారు. జాతీయ స్థాయిలో

వివరాలు 2లో..

## ఇక కడప జిల్లానే.. వైఎస్ఆర్ పేరు తొలగింపు

### మంత్రి లేఖతో కలకలం




వైఎస్ఆర్ జిల్లాగా పిలువబడుతున్న కడప జిల్లా పేరును మార్చాలంటూ మంత్రి సత్యకుమార్ యాదవ్ సీఎం చంద్రబాబుకు రాసిన లేఖ జిల్లాలో కలకలం రేపింది... వైఎస్సార్ పేరును తొలగించి కడప జిల్లాగా మార్చాలని కూటమి మంత్రి సత్యకుమార్ రాసిన లేఖలో

వివరాలు 2లో..

## సీఎం రేవంత్ మీద పరువు నష్టం దావా వేస్తా



త్వరలో సీఎం రేవంత్ రెడ్డి మీద పరువు నష్టం దావా వేస్తానన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఇప్పటికే ఒక మంత్రి మీద కేసు వేశానని చెప్పారు. తనపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వాళ్లను ఎవరినీ వదిలిపెట్టబో నన్నారు. మోదీకే భయపడలేదు.. చిట్టి నాయుడికి భయపడతమా అని అన్నారు

వివరాలు 2లో..

## మూసీ నిర్వాసితుల బాధ్యత నాదే

- అందరినీ ఆదుకుంటం.. 10 వేల కోట్లయినా ఖర్చు చేస్తం
- కేటీఆర్, హరీశ్, ఈటల.. సెక్రటేరియెట్‌కు వచ్చి సలహాలు ఇవ్వండి
- కమిటీ వేస్తం.. అందులో మీకూ చోటు కల్పిస్తం
- అవసరమైతే రేస్ కోర్స్, పోలీస్ అకాడమీని తరలిద్దామని వెల్లడి



మూసీ నిర్వాసితులను అనాథలను చేయమని, వాళ్లందరి బాధ్యతను తానే తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. నిర్వాసితులందరినీ ఆదుకుంటామని, అందుకోసం రూ.10 వేల కోట్లయినా ఖర్చు చేస్తామని చెప్పారు. "కాకా జయంతి సందర్భంగా మాట ఇస్తున్నా.. మూసీ నిర్వాసితులందరికీ తప్పకుండా ప్రత్యామ్నాయం చూపిస్తం. రెచ్చగొట్టేటోళ్ల మాటలు నమ్మకండి. వాళ్ల ఫామ్ హౌస్ లను కాపాడుకోవడానికి మిమ్మల్ని ఉపయోగించుకుంటున్నారు. మీ దగ్గరకు వచ్చి మీ సానుభూతి పొందాలని, మిమ్మల్ని అడ్డుపెట్టుకొని వాళ్ల ఆస్తులు కాపాడుకోవాలని కుట్ర రాజకీయాలు చేస్తున్నోళ్లను నిలదీయండి" అని అన్నారు. శనివారం

వివరాలు 2లో..

## విశ్రాంతి వేళ.. విరుచుకుపడిన మృత్యువు



- బలగాల రాకను పసిగట్టలేకపోయిన మావోయిస్టులు
- ఎన్‌కౌంటర్‌లో 31 మంది మృతితో భారీ నష్టం
- మృతుల్లో 18 మంది పురుషులు.. 13 మంది మహిళలు
- 16 మందిని గుర్తించిన పోలీసులు
- వారిలో కీలక నాయకురాలు నీతి అలియాస్ ఊర్మిళ

భారీవర్షం.. అంతుబట్టని అడవిలో మైళ్ల కొద్దీ ప్రయాణం.. దుర్గమమైన మార్గం.. ఈ నేపథ్యంలో భద్రతా బలగాల కూంబింగ్ సమయంలో జరిగిన ఎన్‌కౌంటర్ మావోయిస్టులకు తీవ్రమైన నష్టం కలిగించింది. వారు భోజనాలు చేసి, విశ్రాంతి తీసుకునే సమయంలోనే పోలీసు బలగాలు నలువైపులా చుట్టుముట్టడంతో కాల్పులు

వివరాలు 2లో..

## డిసెంబర్ 9న భూ పంపిణీ..త్వరలో భూమాత అమలు

- ఆర్ఓఆర్ చట్టంలోని తప్పులను సరిచేస్తం
- పైలెట్ ప్రాజెక్ట్ గా తిరుమలగిరి సాగర్ మండలం
- ఇక్కడి సక్సెస్‌తో రాష్ట్రం మొత్తం విస్తరిస్తం
- నెలాఖరులోపు నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేస్తామని వెల్లడి

వివరాలు 2లో..



వచ్చే డిసెంబర్ 9 న పేదలకు ప్రభుత్వ భూములు పంచుతామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. త్వరలోనే భూ మాతను తీసుకువచ్చి భూమి విషయంలో రైతుకు ఎలాంటి భయం లేకుండా చేస్తామని భరోసా ఇచ్చారు. శనివారం నల్గొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలంలోని నెల్లికల్లి గ్రామంలో నిర్వహించిన భూమాత సర్వే పైలెట్ ప్రాజెక్టు స్కీమ్‌లో భాగంగా మాజీ సీఎల్పీ లీడర్ కుందూరు జానారెడ్డి, నాగార్జునసాగర్, మిర్యాలగూడ

## సిట్ అంటే వైకాపాకు భయమెందుకు?

### కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు

### రేణిగుంట నుంచి ఢిల్లీకి విమాన సర్వీసు ప్రారంభం



తిరుపతి లడ్డూ విషయంలో సుప్రీంకోర్టు వేసిన సిట్ అంటే వైకాపా నాయకులకు భయమెందుకని పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రశ్నించారు. శనివారం ఆయన తిరుపతి జిల్లా రేణిగుంట నుంచి ఢిల్లీకి ఇండిగో విమాన సర్వీసును జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా విమానాశ్రయం బయట విలేకర్లతో

వివరాలు 2లో..

## అభిమాని ఆకాంక్ష నెరవేర్చిన చంద్రబాబు



- క్యాన్సర్‌తో పోరాడుతున్న యువకుణ్ని కలిసిన సీఎం
- చికిత్స కోసం రూ.5 లక్షలు అందజేత

క్యాన్సర్‌తో పోరాడుతూ చివరి ఘడియల్లో ఉన్న ఓ అభిమాని ఆకాంక్షను ముఖ్యమంత్రి చంద్రబాబు నెరవేర్చారు. క్యాన్సర్‌తో పోరాడుతున్న రేణిగుంటకు చెందిన ప్రత్యేక ప్రతిభావంతుడైన సురేంద్రబాబు (30) జీవితంలో

వివరాలు 2లో..




## హైడ్రాకు.. 'జీహెచ్ఎంసీ' బలం

### ఆర్డినెన్స్ జారీ

### అందులోని అధికారాలను బదలాయించనున్న సర్కారు

### ఇకపై ఈ సంస్థ నేరుగా చర్యలు తీసుకునేందుకు మార్గం సుగమం

వివరాలు 2లో..

హైడ్రాకు(హైదరాబాద్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీకి) మరింత బలాన్ని చేకూర్చేందుకు వీలుగా బల్దియా చట్టంలో కొత్త సెక్షన్ చేర్చుతూ ఆర్డినెన్స్ జారీ అయింది. దీనికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలపగా శనివారం రాజ్‌భవన్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. జీహెచ్ఎంసీ పరిధిలో ప్రభుత్వ ఆస్తుల సంరక్షణే లక్ష్యంగా.. ఆక్రమణదారులకు

## కల్తీ నెయ్యి సరఫరాలో బడా మాఫియా



- పథకం ప్రకారమే ఆ మూడు డెయిరీల కుమ్మక్కు
- ఏఆర్ డెయిరీకి ఆర్డర్ వస్తే.. భోలేబాబా నుంచి సరఫరా
- అప్పటి పాలకమండలి నిర్లక్ష్యం వల్లే ఇంత అనర్థం
- టెండరు నిబంధనలు మార్చేసి.. ఉత్తరాది డెయిరీలకు అవకాశాలు
- మన డెయిరీలకు గిట్టుబాటు కాని ధరలకు.. అవి ఎలా సరఫరా చేస్తాయి?
- ఆ మాత్రం ఆలోచన కూడా అప్పటి ఛైర్మన్‌కు లేదా?

వివరాలు 2లో..

## బతుకమ్మ మన తెలంగాణ రాష్ట్రానికే ప్రత్యేకం



హైదరాబాద్: దేశంలో ఎక్కడా బతుకమ్మ పండుగ ఉండదని.. బతుకమ్మ మన తెలంగాణ రాష్ట్రానికే ప్రత్యేకమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గ బీజేపీ ఆధ్వర్యంలో సాగర్ సొసైటీ గ్రౌండ్స్ లో ఇవాళ (అక్టోబర్ 5) బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

వివరాలు 2లో..

# కాకా మార్గంలోనే మా అడుగులు..

- మొదటి పేజి తరువాయి

నెహ్రూను చాచా అని పిలిస్తే.. తెలుగు రాష్ట్రాల్లో అదే ఆత్మీయతతతో కాకా అని పిలుచుకునేది వెంకటస్వామిని మాత్రమేనని సీఎం అన్నారు. "ఆ రోజుల్లోనే 80 వేల మంది పేదలకు గుడిసెలు ఇప్పించిన గొప్ప వ్యక్తి కాకా. కొందరు నేతలు ఒక్క ఇల్లు ఇప్పిస్తేనే పేదల జీవితాలు బాగుచేసినట్లు, వడ్డించినట్లు, తినిపించినట్లు గొప్పలు చెప్పుకుంటారు. అలాంటిది 80 వేల మందికి ఇండ్లు ఇచ్చిన కాకా సేవాగుణాన్ని ఏమనాలి. అలాంటి గొప్ప వ్యక్తి కాకాను గత పాలకులు మర్చిపోవటం వాళ్ల బాధ్యతరాహిత్యానికి నిదర్శనం" అని ఆయన అన్నారు.

### కాంగ్రెస్ పార్టీ ఆఫీస్‌కు ఇల్లు ఇచ్చిండు

ఎమర్జెన్సీ తర్వాత కాంగ్రెస్ పార్టీ ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఆఫీస్ ఎక్కడ ఏర్పాటు చేయాలన్న చర్చ వస్తే.. ఇందిరాగాంధీ దగ్గరికి వెళ్లి తన ఇల్లు ఇస్తున్నట్లు ప్రకటించిన నాయకుడు కాకా వెంకటస్వామి అని సీఎం రేవంత్ కొనియాడారు. 1970 నుంచి ఇప్పటి వరకూ ఏఐసీసీ ఆఫీస్ కొనసాగుతున్నది అదే ప్రాంతలోనన్న విషయం చాలా మందికి తెలియదన్నారు. కాకా సిద్ధాంతాలతోనే కాదు.. కాకా కుటుంబంతో కూడా కాంగ్రెస్ కు విడదీయరాని అనుబంధం ఉందని తెలిపారు. కాకా, ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే ఇద్దరూ సమకాలికులని, కాకా కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు కర్నాటకలో ఖర్గే మంత్రిగా ఉన్నారని సీఎం గుర్తుచేశారు. "ఖర్గే ఎప్పుడు హైదరాబాద్‌కు వచ్చినా చిక్కడపల్లిలో వెంకటస్వామి ఇంటికి వెళ్లేవారు.

గుల్బర్గా వెళ్లేటప్పుడు కూడా కాకా ఇంటికి ఆయన వచ్చి వెళ్లేవారు" అని తెలిపారు. "నన్ను అప్పట్లో ఓసారి కాకా కుమారుల గురించి ఖర్గే అడిగితే.. కాకా కుమారుడు వివేక్ మన పార్టీలో లేరని చెప్పాను. వివేక్‌తో తాను మాట్లాడుతానని, నన్ను కూడా మాట్లాడమని ఖర్గే చెప్పారు. దీంతో నేను వివేక్, సరోజ, వంశీని కలిసి పార్టీలోకి రావాలని కోరాను. కాంగ్రెస్ పార్టీ మీ కుటుంబమని, రాష్ట్రంలోని 4 కోట్ల మందికి మేలు జరగాలంటే మీరు కాంగ్రెస్‌లోకి రావాలని చెప్పాను. అట్ల వాళ్లను పార్టీలోకి తీసుకొచ్చాను. అసెంబ్లీ, ఎంపీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా వివేక్, ఎంపీగా వంశీ గెలిచారు" అని వివరించారు.

ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఎప్పుడు కలిసినా ఆదిలాబాద్ ను దత్తత తీసుకొని డెవలప్ మెంట్ చేయాలని చెప్తుంటాని.. ఆదిలాబాద్, పెద్దపల్లికి తాము ప్రాధాన్యం ఇస్తున్నామిన ఆయన తెలిపారు. అప్పట్లోనే ప్రాణహితకు అంబేద్కర్ పేరును కాకా పెట్టారని, ఆ ప్రాజెక్టును బీఆర్ఎస్ ప్రభుత్వం రీడిజైన్ చేసి లక్ష కోట్లు ఖర్చు చేసిందని అన్నారు. "పేరు మార్చి రీడిజైన్ చేసి లక్ష కోట్లతో మన కండ్ల ముందే గత ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం మన కండ్ల ముందే కూలింది" అని సీఎం తెలిపారు.

### ప్రాణహిత - చేవెళ్లకు నాన్న కృషి..

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాను సస్యశ్యామలం చేసే ప్రాణహిత%-%చేవెళ్ల ప్రాజెక్టు కోసం నాన్న ఎంతో కృషి చేశారు. అప్పటి సీఎం వైఎస్ ను ఒప్పించి సుమారు రూ.35 వేల కోట్ల వ్యయంతో ప్రాజెక్టు మొదలుపెట్టి, బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టారు. కానీ గత బీఆర్ఎస్ సర్కార్ దాన్ని కాళేశ్వరంగా మార్చింది. కాకా వెంకటస్వామి జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశాను. ఆయన వెంటనే అంగీకరించి ఉత్తర్వులు ఇచ్చారు. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డికి కాకా ఫ్యామిలీ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నాం.

కాకా లేని లోటు గత పదేండ్లుగా కనిపిస్తున్నది. నేను ఎంపీగా గెలిచిన తర్వాత తొలిసారి పార్లమెంట్‌కు వెళ్లినప్పుడు కాకా మనుమడిని అని పరిచయం చేసుకుంటే..వాళ్లంతా కాకాతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

# మూసీ నిర్వాసితుల బాధ్యత నాదే

- మొదటి పేజి తరువాయి

కాకా జయంతి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. మూసీ నిర్వాసితులను రెచ్చగొడుతున్నోళ్లు.. ముందుకువచ్చి వాళ్లకు ఏం చేయాలో చెబితే బాగుంటుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఇద్దామా? పరిహారం ఇద్దామా? చెప్పాలని కోరారు. అధికారులను పంపిస్తామని, బాధితులను కూర్చోబెట్టి మాట్లాడాలని, ఎంత నష్టపరిహారం ఇవ్వాలో నిర్ణయించాలని ప్రతిపక్ష నేతలకు సూచించారు. "ఈటల రాజేందర్, కేటీఆర్, హరీశ్ రావు.. మీరు సెక్రటేరియెట్ కు రండి. మా భట్టి, పొన్నం, అధికారులు అంతా ఉంటారు.

మా ప్లాన్ అంతా మీకు వివరిస్తాం. మూసీ నిర్వాసితులకు ప్రత్యామ్నాయంగా ఏం చేయాలో సలహాలు, సూచనలు ఇవ్వండి. లేదంటే అలాగే వదిలేద్దాం అంటే అదైనా చెప్పండి" అని కోరారు. పేదోళ్లను ఆదుకునే అంశంలో కాకా వెంకటస్వామిని ఆదర్శంగా తీసుకుందామన్నారు. "హైదరాబాద్ లో ప్రభుత్వ జాగాలు చాలా ఉన్నాయి. అక్కడ ఏం చేద్దామో చెప్పండి. మలక్ పేట రేస్ కోర్స్ లో 150 ఎకరాల జాగా ఉంది. అంబర్ పేట లో 150 ఎకరాల్లో పోలీస్ అకాడమీ ఉంది. వీటిని సిటీ బయటకు తరలించి అక్కడ పేదలకు ఇండ్లు కట్టిద్దాం. దీనిపై కమిటీ వేద్దాం. ఈటల, కేటీఆర్, హరీశ్ రావుకు ఇందులో చోటు కల్పిస్తాం. ముందుకు రండి.. సలహాలు ఇవ్వండి. మీకు పదేండ్ల అనుభవం ఉంది అని అంటున్నరు. మీ ఆస్తులు ఇవ్వకపోయినా.. పేదవాళ్లకు కోసం మీ సలహాలు అయినా ఇవ్వండి" అని కోరారు.

### దోచుకున్న దాంట్లో 10 శాతం ఇవ్వండి..

బీఆర్ఎస్ నేతలు పదేండ్లలో దోపిడీ చేసిన దాంట్లో 10 శాతం ఇచ్చినా మూసీ నిర్వాసితుల జీవితాలు బాగుపడతాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. "బీఆర్ఎస్ పార్టీ ఖాతాలో రూ.1,500 కోట్లు ఉన్నాయి. అందులో రూ.500 కోట్లు ఇవ్వండి. అందరికీ పంచిపెడదాం. జన్వాడలో 50 ఎకరాల ఫామ్‌హౌస్ ఉంది. గజ్వేల్ లో వెయ్యి ఎకరాల ఫామ్ హౌస్ ఉంది. అందులో 500 ఎకరాలు చేయండి. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తం. జన్వాడ ఫామ్ హౌస్ లో 25 ఎకరాలు ఇవ్వండి. పది అంతస్తుల్లో ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తాను. ఇవన్నీ మీరు దోచుకుంటే వచ్చినవే.

మీ తాతలు ఇచ్చినవి కావు. కేసీఆర్, హరీశ్ రావు 2004, 2009 ఎలక్షన్ అఫిడవిట్లు మా దగ్గర ఉన్నయ్. మీకు పేపర్లు, టీవీలు, ఫామ్‌హౌస్ లు, వేల కోట్లు పెట్టుబడులు ఎక్కడి నుంచి వచ్చాయి? తెలంగాణ ఉద్యమంలో పిల్లలందరూ చనిపోతుంటే.. మీ ఆస్తులు గుట్టల వలే పెరిగినయ్. మీరు వందలు, వేల ఎకరాల్లో జమీందార్లలాగా బతుకుతరు.. పేదలు మాత్రం మూసీలో బతకాల్నా. వాళ్లకు మంచి జీవితాలు వద్దా? వాళ్ల పిల్లలు చదువుకోవద్దా? వాళ్లకు సౌకర్యాలు కల్పించవద్దా?" అని ప్రశ్నించారు.

### అట్లయితే మన బతుకులు మూస్కపోతయ్..

పేదల బాధలు తనకు తెలుసునని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. "ఇండ్లు పోతే బాధ ఉంటది. పేదోళ్ల బాధ ఎలా ఉంటదో తెలియకుండానే ఈ స్టేజ్ కి వచ్చిన్నా. పేదలను ఎలా ఆదుకుందామో చెప్పండి.. అందరినీ కూర్చోబెట్టి మాట్లాడుదాం. హైదరాబాద్ నగరాన్ని ఎలా బాగుచేద్దామో చెప్పండి" అని ప్రతిపక్షాలను ఆయన కోరారు. "హైదరాబాద్ లో చెరువులు, వాగులు, నాలాలు మూస్కపోతే, కబ్జాలకు గురయితే.. గ్రౌండ్ వాటర్ తగ్గుతుంది. వరదలు వస్తే నీళ్లు పోయే మార్గం కూడా ఉండదు. అప్పుడు నగరమే మాయమవుతుంది. పేదలు, ధనవంతులు చెరువులు, నాలాలు, నదులు ఆక్రమిస్తే.. చివరకు అవి మూస్కపోతే, మన బతుకులు కూడా మూస్కపోతయ్" అని అన్నారు.

# విశ్రాంతి వేళ.. విరుచుకుపడిన మృత్యువు

- మొదటి పేజి తరువాయి

మొదలయ్యాయి. నారాయణ్‌పుర్-దంతెవాడ సరిహద్దులో శుక్రవారం జరిగిన భారీ ఎన్‌కౌంటర్ నేపథ్యమిది. ఈ ఘటనలో 31 మంది మావోయిస్టులు మృతిచెందినట్లు పోలీసు అధికారులు వెల్లడించారు. మృతుల్లో దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ (డీకేఎస్‌జడ్‌సీ) తూర్పు బస్తర్ ప్రాంత ఇన్‌ఛార్జి నీతి అలియాస్ ఊర్మిళ సహా పలువురు నాయకులున్నారు. భద్రతా బలగాలు దాదాపు రోజున్నర సమయం దట్టమైన అరణ్యంలో గాలింపు చేపట్టాయి. మావోయిస్టులకు గట్టి పట్టున్న ఆ ప్రాంతంలో వారి కంటపడకుండా జాగ్రత్త వహిస్తూ.. 10 కి.మీ. ద్విచక్రవాహనాలపైన, తర్వాత 12 కి.మీ. మేర కాలినడకన పయనించారు. 3, 4 పర్వతాలను దాటుకుని.. తుల్‌తులి-నెందూరు అటవీప్రాంతానికి చేరుకున్నారు. వారి రాకను పసిగట్టలేకపోవడంతో మావోయిస్టులు భారీమూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. మృతుల్లో ఊర్మిళతో పాటు మావోయిస్టు పార్టీ దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీకి చెందిన డీవీసీ (డివిజన్ కమిటీ), పీఎల్‌జీఏ (పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ) నంబరు-6కు చెందిన నాయకులు ఉన్నట్లు బస్తర్ ఐజీ సుందరరాజ్ ప్రకటించారు. ఊర్మిళ తలపై రూ.25 లక్షల రివార్డుందని తెలిపారు. మృతుల్లో 16 మందిని గుర్తించామని, మిగిలిన వారి వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

### ఇలా ఉప్పందింది..

నారాయణ్‌పుర్-దంతెవాడ సరిహద్దులోని ఓర్చా, బర్సూర్ పోలీసుస్టేషన్ల పరిధిలోని గోవెల్, నెందూర్, తుల్‌తులి ప్రాంతాల్లో కమలేశ్ సహా డీకేఎస్‌జడ్‌సీ, పీఎల్‌జీఏ కంపెనీ-6, ఇంద్రావతి ఏరియా కమిటీ, ప్లాటూన్ నంబర్-6కి చెందిన అగ్రశ్రేణి నాయకులు సమావేశం అవుతున్నట్లు నిఘావర్గాల సమాచారం అందింది. దీంతో ఉన్నతాధికారులు ఈ నెల 3వ తేదీ ఉదయాన్నే ఆ ప్రాంతానికి ప్రత్యేక బలగాలను పంపారు. వారు కూంబింగ్ చేపట్టగా.. శుక్రవారం మధ్యాహ్నం ఎదురుకాల్పులు సాగాయి. ఈ ఘటనలో గాయపడిన డీఆర్‌జీ జవాన్‌ను ఆసుపత్రికి తరలించారు. ఎల్ఎంజీ రైఫిల్-1, ఏకే57-4, ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు-6, ఇన్సాస్ రైఫిళ్లు-3, 303 రైఫిళ్లు-2, పలు క్యాలిబర్ రైఫిళ్లు, స్థానికంగా తయారు చేసిన వాటితోపాటు ఆటోమేటిక్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. మరికొందరు మావోయిస్టులు మరణించడం లేదా గాయపడి ఉండొచ్చని భావిస్తున్నారు.

### అడవి నుంచి మృతదేహాలను తీసుకువస్తున్న జవాన్లు

### మృతి చెందిన మావోయిస్టులు వీరే..

నీతి అలియాస్ ఊర్మిళ, డివిజన్ కమిటీ సభ్యులు సురేశ్ సలాం, మీనా మడకం, పీఎల్‌జీఏ కంపెనీ నంబర్-6కు చెందిన అర్జున్, సుందర్, బుదురాం, సుక్కు, ఫూలో, బసంతి, సోమే, జమిలా అలియాస్ బుద్రీ, ఏరియా కమిటీ సభ్యులు రామ్‌దేర్, సోహన్, సుక్లూ అలియాస్ విజయ్, జమ్లీ, సోనూ కోరంల మృతదేహాలను గుర్తించామని ఐజీ తెలిపారు. మృతుల్లో 16 మంది తలలపై రూ. 1.30 కోట్ల నజరానా ఉందన్నారు. బస్తర్ డివిజన్‌లో ఈ ఏడాది ఇప్పటివరకు 188 మంది మావోయిస్టులు ఎదురుకాల్పుల్లో మరణించారని చెప్పారు. 706 మంది మావోయిస్టులను అరెస్టు చేశామని, మరో 733 మంది లొంగిపోయారని వివరించారు.

## కల్తీ నెయ్యి సరఫరాలో బడా మాఫియా

తిరుమలలో శ్రీవారికి నివేదించే ప్రసాదాలు, లడ్డూల తయారీకి 10 లక్షల కిలోల ఆవు నెయ్యి సరఫరాకు కాంట్రాక్ట్ దక్కించుకున్న తమిళనాడులోని దిండిగల్‌కి చెందిన ఏఆర్ డెయిరీ అడుగడుగునా నిబంధనల్ని ఉల్లంఘించి, కల్తీ నెయ్యి సరఫరా చేయడం వెనుక అంతర్‌రాష్ట్ర కల్తీ నెయ్యి మాఫియా ఉందన్న అనుమానాలు బలపడుతున్నాయి. తిరుపతికి 2,300 కి.మీ. దూరంలోని రూర్కీలో ఉన్న భోలేబాబా డెయిరీ నుంచి తిరుపతి సమీపంలోని వైష్ణవి డెయిరీ కిలో రూ.355 చొప్పున నెయ్యి కొనుగోలు చేయడం, దాన్ని దిండిగల్‌లోని ఏఆర్ డెయిరీకి కిలో రూ.318.57 చొప్పున విక్రయించడం.. ఏఆర్ డెయిరీ ఆ నెయ్యిని కిలో రూ.319.80 చొప్పున తితిదేకి సరఫరా చేయడం.. ఆ అనుమానాలన్నింటినీ బలపరుస్తున్నాయి. రూర్కీలో కిలో రూ.355కి కొన్న నెయ్యిని వేల కి.మీ.రవాణా ఖర్చులు కూడా భరించి, తితిదేకి కిలో రూ.319.80కి విక్రయించారంటేనే భారీగా కల్తీ జరిగిందని ఆరో తరగతి పిల్లాడినడిగినా చెప్పేస్తాడు! అప్పటి తితిదే పాలక మండలి ఛైర్మన్‌కు మాత్రం ఆ అనుమానం రాలేదంటే ఎంత గొప్పగా పర్యవేక్షించారో తెలుస్తోంది. పైగా భోలేబాబా డెయిరీలో డైరెక్టర్లుగా ఉన్న విపిన్ జైన్, పొమిల్ జైన్‌లు.. వైష్ణవి డెయిరీలోనూ డైరెక్టర్లు కావడం, తితిదేకి నెయ్యి సరఫరా కాంట్రాక్ట్‌ను ఏఆర్ డెయిరీ దక్కించుకోవడానికి మూడు నాలుగు నెలల ముందే వారు వైష్ణవి డెయిరీలో డైరెక్టర్లుగా చేరడాన్ని బట్టి చూస్తే.. ఇది ముమ్మాటికీ పథకం ప్రకారం జరిగిన కుంభకోణమని అర్థమవుతోంది. పైగా భోలేబాబా, వైష్ణవి డెయిరీలు గత ప్రభుత్వ హయాంలో తితిదేకి కొన్ని వేల కిలోల నెయ్యి సరఫరా చేశాయి. కొన్ని కోట్ల రూపాయల నెయ్యి కాంట్రాక్ట్ ఇచ్చేటప్పుడు.. ఆ డెయిరీల సామర్థ్యమేంటి? ఎవరి యాజమాన్యంలో నడుస్తున్నాయి? గత చరిత్ర వంటి అంశాల్ని క్షుణ్ణంగా పరిశీలించాల్సిన బాధ్యత తితిదే పాలకమండలిపై లేదా? గత ప్రభుత్వ హయాంలో ప్రముఖులకు దర్శనాలు చేయించడం, దాన్ని ఉపయోగించుకుని పనులు చేయించుకోవడానికే పరిమితమైన అప్పటి ఛైర్మన్, మెజారిటీ పాలకవర్గ సభ్యులు.. శ్రీవారి ప్రసాదాలకు సరఫరా అయ్యే సరకుల నాణ్యతను పూర్తిగా గాలికొదిలేశారనడానికి ఇదే నిదర్శనమన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పాలకవర్గ ప్రమేయం లేకపోతే.. కల్తీ నెయ్యి సరఫరా చేసేంత సాహసానికి డెయిరీలు ఒడిగడతాయా అన్న అనుమానాలూ వ్యక్తమవుతున్నాయి.

## హైడ్రాకు.. 'జీహెచ్ఎంసీ' బలం

- మొదటి పేజి తరువాయి

నోటీసులివ్వడం, విచారణ చేపట్టడం, అక్రమ నిర్మాణాలను కూల్చివేయడం వంటి అధికారాలతో ప్రభుత్వం కొత్త సెక్షన్‌ను రూపొందించింది. దాన్ని జీహెచ్ఎంసీ చట్టంలో చేర్చి, తద్వారా జీహెచ్ఎంసీ కమిషనర్‌కు సమకూరే అధికారాలను హైడ్రాకు బదలాయించాలని ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్ణయించింది. అసెంబ్లీ సమావేశాలకు మరింత సమయం ఉండటంతో.. ఆ నిర్ణయాన్ని తక్షణం అమల్లోకి తెచ్చేందుకు ఆర్డినెన్స్ జారీ చేయాలని .. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ప్రతిపాదనలను పంపింది. పరిశీలించిన గవర్నర్ ఇంతక్రితమే ఆమోదించగా తాజాగా నోటిఫికేషన్ విడుదలైంది. ఆరు నెలలపాటు ఆర్డినెన్స్ అమలులో ఉండనుంది. ఆలోపే.. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో సర్కారు ఈ చట్ట సవరణకు సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేసుకుంటుందని సమాచారం.

### జీహెచ్ఎంసీపై ఆధారపడాల్సిన పనిలేకుండా...

రాష్ట్ర ప్రభుత్వం జులై 19న జీవో 99 ద్వారా హైడ్రాను ఏర్పాటు చేసింది. ఓఆర్ఆర్ వరకు ఉన్న నగరానికి విపత్తుల వేళ సాయం అందించేందుకు, విపత్తులు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకునేందుకు, ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం కనుగొనేందుకు, చెరువులు, కుంటలు, పార్కులు, ప్రభుత్వ భూముల సంరక్షణకు ఈ సంస్థను ఏర్పాటు చేసింది. ఐజీ ర్యాంకు అధికారి ఎ.వి.రంగనాథ్‌ను కమిషనర్‌గా నియమించింది. అప్పట్నుంచి ఆయన ఆధ్వర్యంలో హైడ్రా దూకుడుగా వెళ్తోంది. అనేక అక్రమ కట్టడాలను తొలగించింది. ఈ క్రమంలో.. చట్టపరమైన అవాంతరాల వల్ల కమిషనర్ రంగనాథ్ ఇతర శాఖలపై ఆధారపడాల్సి వస్తోంది. ఆక్రమణలను తొలగించేందుకు.. జీహెచ్ఎంసీ, శివారు మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థల ద్వారా నోటీసులు ఇప్పిస్తూ, అనుమతులు రద్దు చేయిస్తూ ముందుకెళ్తున్నారు. ఇప్పుడు 374-బి సెక్షన్‌లోని అధికారాలను హైడ్రాకు ఇస్తే.. జీహెచ్ఎంసీ పరిధిలో హైడ్రా కమిషనర్‌కు నేరుగా చర్యలు తీసుకునే వెసులుబాటు ఉంటుంది.

### కొత్తగా సెక్షన్ 374-బి

జీహెచ్ఎంసీ చట్టం-1955లో ఇప్పటి వరకు 374, 374-ఎ సెక్షన్లు ఉన్నాయి. ఇప్పుడు సెక్షన్ 374-బి చేర్చుతూ ఆర్డినెన్స్ ద్వారా ప్రభుత్వం ఆ చట్టాన్ని సవరించింది. అందులోని అంశాలకు సంబంధించి జీహెచ్ఎంసీ కమిషనర్‌కు సమకూరే అధికారాలను రాష్ట్ర ప్రభుత్వం ఏ ఇతర సంస్థకైనా అప్పగించవచ్చని ఆర్డినెన్స్ చెబుతోంది. అంటే.. ఆ అధికారాలను త్వరలో హైడ్రాకు బదలాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేయనుందని సమాచారం. తద్వారా హైడ్రాకు అదనపు బలం సమకూరుతుందని అధికారులు చెబుతున్నారు. రోడ్లు, నాలాలు, వీధులు, జలవనరులు, ప్రభుత్వ ఖాళీ స్థలాలు, పార్కులు, ఇతరత్రా ఆస్తుల ఆక్రమణలకు సంబంధించి నోటీసులు ఇవ్వడం, బాధ్యుల నుంచి పత్రాలు కోరడం, ఆక్రమణ నిజమని తేలాక నిర్మాణాలను కూల్చడం, విపత్తులు సంభవించకుండా తగు చర్యలు తీసుకోవడం వంటి అధికారాలను ఈ కొత్త సెక్షన్‌లో పొందుపరిచారు.

## సీఎం రేవంత్ మీద పరువు నష్టం దావా వేస్తా

- మొదటి పేజి తరువాయి

కేటీఆర్. కందుకూరు రైతు ధర్నాలో పాల్గొన్న కేటీఆర్.. పాలనలో రేవంత్ విఫలమయ్యారని విమర్శించారు. అన్ని వర్గాలను రేవంత్ మోసం చేశారని చెప్పారు. మూసీ బ్యూటీఫికేషన్ కాదు..లూటిఫికేషన్ అని సెటైర్ వేశారు. రేవంత్ రెడ్డి కళ్లు శాంతిస్తాయంటే..తమవి కూలగొట్టు కానీ పేదల జోలికి మాత్రం వెళ్లొద్దన్నారు కేటీఆర్. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే కొడంగల్ లోని రెడ్డి కుంటలో ఉన్న ఆయన ఇల్లును ముందు కూల్చాలన్నారు. పైసల పిచ్చి ఉంటే నాలుగు కోట్ల మంది చందాలు వసూలు చేసి రేవంత్ కు ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు కేటీఆర్.ట్రిపుల్ ఆర్ అలైన్ మెంట్ మార్చడానికి కోమటి రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు కేటీఆర్. మూసీ కంపు అంతా సీఎం నోట్లోనే ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు కడతా అంటే కాంగ్రెస్ కు ఓట్లు చేశారు కానీ.. కులగొడతా అంటే ఓట్లు వేయలేదన్నారు. ఆరు గ్యారంటీల హామీలకు పైసలు లేవు

కానీ మూసీ సుందరీకరణ చేస్తారంటా అంటూ సెటైర్లు వేశారు కేటీఆర్. మూసీ సుందరీకరణతో కాంగ్రెస్ నేతలు కమీషన్లు కొట్టేయాలని చూస్తున్నారని ఆరోపించారు. పథకాలు అమలు చేస్తే కమీషన్ రాదని... అందుకే మూసీ ప్రక్షాళన అంటున్నారని విమర్శించారు కేటీఆర్.

## ఇక కడప జిల్లానే.. వైఎస్ఆర్ పేరు తొలగింపు

- మొదటి పేజి తరువాయి

కడప జిల్లా ప్రాముఖ్యతతో పాటు, వైసీపీ అధినేత మాజీ సీఎం జగన్ ను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. కలియుగదైవం వేంకటేశ్వర స్వామి సన్నిధికి చేరడానికి తొలిగడప కడప అని.. కడప పేరుకు ఒక చారిత్రక నేపథ్యం, ఆధ్యాత్మిక ప్రాశస్త్యం ఉన్నాయని అన్నారు.కడప జిల్లా ప్రాముఖ్యత పట్ల కనీస అవగాహన లేని మాజీ సీఎం జగన్ పేర్ల పిచ్చితో జిల్లా పేరును 'వైఎస్సార్' జిల్లాగా మార్చడం తప్పని అన్నారు సత్యకుమార్. అందుకే కడప జిల్లా ప్రజల మనోభావాల మేరకు జిల్లా పేరుని గెజిట్ లో మార్పులు చేసి గతంలో జరిగిన తప్పును సరిదిద్దాల్సిందిగా సీఎం చంద్రబాబును కోరానని లేఖలో పేర్కొన్నారు సత్యకుమార్.వైఎస్ఆర్ సీఎంగా ఉన్నప్పుడు.. జిల్లా అభివృద్ధి కోసం కృషి చేశారన్నది ఎవ్వరూ కాదనలేని సత్యం అని.. కాబట్టి కడప చారిత్రక నేపథ్యాన్ని, వైఎస్ సీఎంగా ఉన్న కాలంలో జరిగిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని వైఎస్ఆర్ జిల్లాగా పిలవబడుతున్న కడప జిల్లాను "వైఎస్సార్ కడప" జిల్లాగా మార్చాలని కోరారు సత్యకుమార్.మంత్రి సత్యకుమార్ లేఖపై వైసీపీ శ్రేణులు మండిపడుతున్నారు. కడప జిల్లా పేరును తమ హయాంలో మార్చలేదని.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మార్చిందని.. 2014 నుండి 19 వరకు టీడీపీ ప్రభుత్వమే అధికారంలో ఉండగా జిల్లా పేరును ఎందుకు మార్చలేదని ప్రశ్నిస్తున్నారు. అప్పుడు మార్చని పేరు ఇప్పుడు మార్చాల్సిన అవసరం ఏముందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు కడప జిల్లా వైసీపీ నేతలు.

## బతుకమ్మ మన తెలంగాణ రాష్ట్రానికే ప్రత్యేకం

- మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరికి దేవి నవరాత్రులు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రకరకాల పూలతో బతుకమ్మ ను అలంకరించుకొని అమ్మవారిని కొలిచే సంప్రదాయం బతుకమ్మ పండుగని అన్నారు.

తెలంగాణలో బతుకమ్మ, దసరా పండుగ మంచి వాతారణంలో జరుపుకుంటామన్నారు. గతంలో నిజాంకు వ్యతిరేకంగా పాటలు పాడుతూ బతుకమ్మ జరుపుకునేవారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రధాని మోడీ తరపున రాష్ట్ర ప్రజలకు నవరాత్రి, బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మవారి ఆశీసులు, దీవెనలు రాష్ట్రప్రజలందరి మీద ఉండాలని కోరుకుంటున్నాని అన్నారు.

## అభిమాని ఆకాంక్ష నెరవేర్చిన చంద్రబాబు

- మొదటి పేజి తరువాయి

ఒక్కసారైనా చంద్రబాబుతో ఫొటో దిగాలనే తన ఆకాంక్షను స్థానిక నాయకుల ద్వారా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డికి తెలిపారు. ఆయన ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో తిరుమల పర్యటన ముగించుకుని శనివారం రేణిగుంటలో విమానం ఎక్కేందుకు విమానాశ్రయం గేటు వద్దకు వెళ్తున్న ముఖ్యమంత్రి వాహనం దిగి వచ్చి సురేంద్రబాబును కలవడంతో ఆయన సంతోషంతో పొంగిపోయారు. సురేంద్ర తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. సురేంద్రబాబుకు చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి రూ.5 లక్షల చెక్కును అందజేశారు. అతనికి ఏ అవసరం ఉన్నా తన వద్దకు తీసుకురావాలని స్థానిక నాయకులను ఆదేశించారు.

## డిసెంబర్ 9న భూ పంపిణీ.. త్వరలో భూమాత అమలు

- మొదటి పేజి తరువాయి

ఎమ్మెల్యేలు కుందూరు జైవీర్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, కలెక్టర్ సి. నారాయణరెడ్డితో కలిసి రైతులతో ముఖాముఖిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న రెవెన్యూ చట్టంలో తప్పులను సరిచేసి దేశానికే రోల్ మోడల్‌గా ఉండేలా నూతన రెవెన్యూ (ఆర్‌ఓఆర్ ) చట్టాన్ని తీసుకురాబోతున్నామని చెప్పారు. తిరుమలగిరి సాగర్ మండలంలో ధరణి తో అనేక సమస్యలు ఉత్పన్నం అయ్యాయని, వాటన్నింటినీ పరిష్కరించేందుకు గానూ ఈ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామని చెప్పారు. ఇక్కడి సక్సెస్ తో రాష్ట్రం అంతా విస్తరిస్తామని తెలిపారు. అసైన్డ్ భూములకు సంబంధించిన రైతుల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటి పరిష్కారంతో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని చెప్పారు. ధరణి పోర్టల్‌తో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆటలాడిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో విసిరేస్తామని ఎన్నికల ప్రచారం లో రేవంత్‌రెడ్డి చెప్పారని, ఈ క్రమంలోనే ఇప్పుడు 2020 చట్టాన్ని సవరిస్తూ ఆర్‌ఓఆర్ చట్టాలు అమలు చేస్తామని చెప్పారు. తిరుమలగిరి సాగర్ మండలం లో 4,300 ఎకరాల్లో 1,300 మంది రైతులకు పట్టాలు ఉన్నా భూమి లేదని ప్రభుత్వం గుర్తించిందన్నారు. అటవీ భూములు అధికంగా ఉన్నాయని, అసలు రైతులకు న్యాయం జరగడం లేదనే విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందన్నారు. అటవీ శాఖ, రెవిన్యూ శాఖల మధ్య వివాదం ఉన్న భూ సమస్యలు పరిష్కరిస్తామని, గత ప్రభుత్వ తప్పిదాల వల్లే భూమి లేకున్నా పాస్ పుస్తకాలు సృష్టించి, రైతుబంధు పొందారని అన్నారు. గతంలో తెచ్చిన 2020 రెవిన్యూ చట్టం, ధరణితో రాష్ట్రంలోని రైతులు, ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని చెప్పారు. 2020 చట్టాన్ని, అలాగే ధరణిలోని తప్పొప్పులను సవరించేందుకు దేశంలోని అన్ని రెవెన్యూ చట్టాలను పరిశీలించి మేలైన చట్టం తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను సేకరించి పబ్లిక్ డొమైన్‌లో ఉంచిందని తెలిపారు. ఇందులో భాగంగానే తిరుమలగిరి సాగర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశామని, ప్రజలకు అనువైన ఆర్‌ఓఆర్ చట్టం అమలు చేస్తామని, ఈ చట్టాల విషయంలో ప్రతిపక్ష పార్టీల సలహాలు, సూచనలు కూడా స్వీకరిస్తామని చెప్పారు.

## సిట్ అంటే వైకాపాకు భయమెందుకు?

- మొదటి పేజి తరువాయి

మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాలను వైకాపా అధినేత జగన్ స్వాగతిస్తారని అనుకుంటే అవమానపరిచేలా సిట్ లేదు, బిట్ లేదని పలుచన చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. మరోపక్క విమానయాన రంగంలో దేశంలో మన రాష్ట్రం ముందంజలో ఉందని చెప్పారు. తిరుపతి, విశాఖపట్నం, విజయవాడ నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విమానాలు పెంచే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. ఇక్కడి నుంచి గల్ఫ్ దేశాలకు నేరుగా విమానాలను నడిపేందుకు చర్యలు తీసుకుంటామని, ప్రజలు ఈ సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పదేళ్ల ప్రధాని నరేంద్రమోదీ పాలనలో విమానాశ్రయాల సంఖ్యను 74 నుంచి 157కు పెంచారన్నారు. ఇక్కడి నుంచి ముంబయి, కోయంబత్తూరు, శిర్డీ, కోల్‌కతాకు నేరుగా విమానాలను నడిపేందుకు మాట్లాడుతున్నట్లు తెలిపారు. శ్రీకాకుళం, నెల్లూరు, ఒంగోలు, పుట్టపర్తిలోనూ విమానాశ్రయాల నిర్మాణానికి కసరత్తులు చేస్తున్నట్లు చెప్పారు. అంతకుముందు దిల్లీకి విమాన సర్వీసు ప్రారంభోత్సవంలో పాల్గొని ప్రయాణికులకు బోర్డింగ్ పాస్ అందజేశారు. అనంతరం శ్రీవారి దర్శనార్థం తిరుమలకు బయలుదేరి వెళ్లారు. ఆయనతోపాటు మాజీ ఎంపీ గల్లా జయదేవ్, స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రఘురాం రెడ్డి కన్నీటి పర్యంతం

● బావమరిది నూకల నరేష్ రెడ్డి మృతదేహాన్ని చూసి తట్టుకోలేకపోయిన రామసహాయం



**సికె న్యూస్ ప్రతినిధి ,మరిపెడ :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి మృతదేహాన్ని చూసి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి కన్నీటి పర్యంతం అయ్యారు. స్వయానా బావమరిది కావడంతో ఆయన మృతిని తట్టుకోలేక పోయారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెంలో నరేష్ రెడ్డి మృతదేహానికి ఎంపీ నివాళులు అర్పించారు. ఆర్ఆర్ఆర్ తో పాటు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. నరేష్ రెడ్డి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థించారు.

## మద్దులపల్లి మార్కెట్ నిర్మాణ పనులు పున:ప్రారంభం

పరిశీలించిన తుంబూరు దయాకర్ రెడ్డి



**సికె న్యూస్ ప్రతినిధి ,ఖమ్మం రూరల్ :** మద్దులపల్లి మార్కెట్ నిర్మాణ పనులు పున:ప్రారంభం అయ్యాయి. ఆ పనులను కొబ్బరికాయ కొట్టి మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం పునః ప్రారంభించారు. అనంతరం పెండింగ్ పనులను పరిశీలించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత బాధ్యులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కల్లెం వెంకట్ రెడ్డి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాధబాబు, డైరెక్టర్ పంతులు నాయక్, మద్ది మల్లా రెడ్డి, మౌలానా, మద్ది కిశోర్ రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కె.వి. చారి, తమ్మినేని నవీన్, అంబటి సుబ్బారావు, నల్లపునేని కౌశిక్, గురునారాయణ, అంజయ్య, బాణోతు కిశోర్ నాయక్, ఆరెంపుల రామయ్య, బాణోతు హరి, వెంకట నారాయణ, గుడిచుట్టు వెంకన్న తదితరులున్నారు. తదనంతరం వార్తా కార్యాలయ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్స్ దుకాణాన్ని ప్రారంభించారు. ఖమ్మం నగరంలోని వైరా రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన జివిమాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తపస్ నార్సింగి మండల నూతన కమిటీ ఎన్నిక




**అక్టోబర్ 06 ( సీ కే) చేగుంట :** మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా: తీగుళ్ల స్వామి ( జడ్.పి.హెచ్.ఎస్ నార్సింగి ),పాతూరి భాస్కర్ రెడ్డి(యుపియస్ శంకాపూర్ )
ఉపాధ్యక్షులుగా: నాగవేందర్ రావు( యుపియస్ జప్తిశివనూరు),ప్రసాద్(జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల నార్సింగి),శివ జ్యోతి ( ఎంపిపియస్ వల్లూరు )
కోశాధికారిగా: నరేష్ గౌడ్ (యుపియస్ నర్సంపల్లి ),
కార్యదర్శులుగా:యు.నందు (ఎంపిపియస్ పెద్దతాండ ), స్వామి(యుపియస్ సంకాపూర్),రేఖ(ఎంపిపియస్ చిన్నతండా),రమేష్ (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నార్సింగి) సహ కార్యదర్శులు గా:
గోపాల్ (యుపియస్ నర్సంపల్లి ), రాజు ( ఎంపిపియస్ శేరిపల్లి ),శ్వేత (ఎంపిపియస్ వల్లూరు ) కార్యవర్గ సభ్యులుగా:సంతోష్ ( జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నార్సింగి), పద్మశ్రీ(ఎంపిపియస్ నార్సింగి), గీతా(యుపియస్ శంకాపూర్), కళ్యాణి(ఎంపిపియస్ వడ్డెర కాలనీ ),శివ కృష్ణ(ఎంపిపియస్ శేరిపల్లి), పుష్పలత,మాధవి( జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నార్సింగి),యాదగిరి( జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శేరిపల్లి)ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిడ్డిఎల్లం చల్లా లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ తపస్ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని, సంఘం యొక్క రాష్ట్ర, జిల్లా, శాఖ ఆదేశాలను పాటిస్తూ, ఉపాధ్యాయులకు విద్యా రంగానికి అవసరమైన సేవలందిస్తామని వారు అన్నారు.

## అక్రమంగా లారీలో ఇసుక తరలింపు

పెట్టుబడి చేసి కేసు నమోదు చేసిన ఎస్సై రామాంజనేయులు



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య అక్టోబర్ 05:** భద్రాద్రి కొత్తగూడెం నుండి మఠంపల్లికి అక్రమంగా ఇసుక తరలిస్తున్న TS29TB6677 లారీ ని శుక్రవారం సాయంత్రం ఎస్సై రామాంజనేయులు పట్టుబడి చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఇట్టి కార్యక్రమంలో ఏఎస్ఐ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ అధికారులకు సహకరించండి రుణమాఫీని వినియోగించుకోండి.

● అంతర్జాతీయ గాంధీథం అధ్యక్షులు డా.బుసిరెడ్డి శంకర్ రెడ్డి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 05,** కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీని ఇప్పటివరకు రుణమాఫీ పరిధిలోకి రాని రైతులు ఈనెల 7వ తారీఖు లోగా రైతులందరూ వినియోగం వినియోగించు కోవాల్సిందిగా అంతర్జాతీయ గాంధీపథం అధ్యక్షులు డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి కోరారు.
ఇప్పటివరకు రుణమాఫీ కానీ రైతులు వ్యవసాయ శాఖ అధికారుల వద్ద ఆధార్ కార్డు, సంబంధిత బ్యాంకు అకౌంట్ నెంబరు తదితర వివరాలను సమర్పించి ఫోటో దిగి రుణమాఫీకి అర్హులు కావాల్సిందిగా డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి రైతులకు విజ్ఞప్తి చేశారు.
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండు లక్షల రుణమాఫీ చరిత్ర ఆత్మకమని ఈ సదవకాశాన్ని ప్రతి రైతు వినియోగించుకుని, రుణమాఫీకి అర్హులు కావాల్సిందిగా అంతర్జాతీయ గాంధీథం అధ్యక్షులు డా.బుసిరెడ్డి శంకర్ రెడ్డి రైతులకు విజ్ఞప్తి చేశారు

## వీ ఆర్ ఏ ల వరస్వతం త్వరితగతిన నియమించాలి- కలెక్టర్ కు వినతిపత్రం



**అక్టోబర్ 05 (సీ కే ) చేగుంట** :శ్రీయుత గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ కీసవినయముగా మనవి చేయునది. గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినటువంటి జి.ఓ.ఎం.ఎస్. నెం. 81 %డ% 85, తేది : 24-07-2023 ప్రకారం 3797 మంది 61 సం౹౹లు పైబడిన విఆర్ఎల వారసులకు త్వరితగతిన నియామక ఉత్తర్వులు ఇప్పించుట గురించి...
పైన తెలిపిన విషయానుసారం గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఆర్ఎలను రెగ్యులర్ చేస్తూ కారుణ్య (వారసత్వ) నియామకాల కోసం జి.ఓ. ఎం. ఎస్. నెం. 81 %డ% 85 ప్రకారం 3797 మంది 61 సం?లు పైబడిన వారి వారసులకు ఉద్యోగ నియామకం కోసం జీవోలు జారిచేయబడినాయి. కాని ఇట్టి జీవోలపైన స్టే ఉన్న కారణంగా నియామక ఉత్తర్వులు ఇవ్వలేదు. కాని తేది: 21-11-2023 రోజున హైకోర్టు డివిజన్ బెంచ్ ఉత్తర్వులనుసారం జిఓ నెం. 81 పైన గల స్టే ఎత్తివేసిన విషయం తమరికి తెలిసినదే.
గత 5 నుండి 10 సంవత్సరాలుగా 61 సం?దాటిన విఆర్ఏ వారసులము ఉన్నత విద్యార్హతలు కలిగి ఉండడం వలన మా సేవలను ఎమ్మార్వో కార్యాలయాలలో అందిస్తూనే ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకుపోవడానికి మావంతు కృషి కూడా చేస్తున్నాము.
రాష్ట్రంలో గల 3797 మంది 61 సం౹౹ నిండిన విఆర్ఏ వారసులకు నియామక ఉత్తర్వులు ఇవ్వనందువలన మా యొక్క కుటుంబాల ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మరియు మానసికంగా కూడా ఎంతో కుంగిపోతున్నారు. ఇప్పటివరకు 17 మంది విఆర్ఏ లు కూడా మరణించడం జరిగింది. జీవో నెం. 81 %డ% 85 ప్రకారం మొత్తం 20555 మంది విఆర్ఎలలో 16758 మంది వివిధ డిపార్ట్మెంట్లలో వారి వారి అర్హతలనుబట్టి నియామక ఉత్తర్వులు, ఐడీలు కూడా ఇవ్వడం జరిగింది. కాని మా 61 సం?లు పైబడిన విఆర్ఏ వారసులకు ఇప్పటి వరకు ఎలాంటి నియామక ఉత్తర్వులు ఇవ్వలేదు. గత 10 నెలలుగా 20555 విఆర్ఎలు చేయవలసిన విధులను 3797 మంది మాత్రమే నిర్వహిస్తున్నాము.
కావున మా యందు దయతలచి మా 3797 మంది 61 సం?ల పైబడిన విఆర్ఎల వారసులకు నియామక ఉత్తర్వులు ఇప్పించి మా కుటుంబాలను ఆదుకోవలసినదిగా మనవి చేస్తున్నాము.
61 ఏళ్ళు పైబడిన విఆర్ఏ వారసులు తెలంగాణ రాష్ట్రం. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ మరియు నాగరాజు భూపాల్ శివకుమార్ నాగరాజు వీరేశం కిష్టయ్య శ్రీశైలం నవీన్ మెదక్ జిల్లా అన్ని మండలాల వీ ఆర్ ఏ లు తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎంపీ వెంకటమ్వామి కి ఘన నివ్వాలర్పించిన తహసిల్దార్ ,ఎంపీడీవో




**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య అక్టోబర్ 05:**మండల రెవెన్యూ, ప్రజా పరిషత్ కార్యాలయంలో శ్రీ జీ వెంకటస్వామి మాజీ ఎంపీ జయంతి సందర్భంగా తహశీల్దార్ మంగా ఎంపీడీవో బి. శ్రీనివాస్ అద్వర్యంలో శ్రీ.జి వెంకటస్వామి మాజీ ఎంపీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఇట్టి కార్యక్రమములో రిటైర్డ్ ఎంపీడీఓ జానకిరాములు,అర్ ఐ లు సీనియర్ అసిస్టెంట్ లు ఏ పి ఓ ,ఈ సి జూనియర్ సహాయకులు ,కార్యాలయ సిబ్బంది మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారికి స్వాతి కళ్యాణం



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య అక్టోబర్ 05:** లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రం నందు శుక్రవారం శ్రీ స్వామి వారికి స్వాతి కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి రమాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి, ఆంజినేయచార్యులు వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. ఇట్టి కళ్యాణంలో పాల్గొన్న దంపతులు సూర్యారావు, బ్రహ్మాచారి, ప్రభాకర్ రావు, సుమన్ సుమలత, బ్రహ్మం, రాజశేఖర్ దంపతులు పాల్గొన్నారు.

## భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గామాత సన్నిధిలో అన్నదాన కార్యక్రమం



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్)అక్టోబర్ 5:**ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవా దృక్పథం అలవడుతుందని సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, అన్నారు.
దుర్గాదేవి నవరాత్రుల సందర్భంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన పోషకులు డాక్టర్ శ్వేతా ప్రియాంక - సుధీర్ దంపతులు దుర్గామాత సన్నిధిలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, పాల్గొని దుర్గాదేవికి ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యువత ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవా దృక్పథం అలవడుతుందని పట్టణ కేంద్రంలోని పలు వార్డులలో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. దుర్గాదేవి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ లోక క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. అన్నదాన పోషకులు డాక్టర్ శ్వేతా ప్రియాంక సుధీర్ దంపతులను ఈ సందర్భంగా అభినందించారు. ఆ దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ చౌటుప్పల్ పట్టణ అధ్యక్షులు మొగుదాల రమేష్ గౌడ్, భవాని యూత్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఒరగంటి రాజేందర్ గౌడ్, కన్వీనర్ బొబ్బిళ్ళ సుభాష్ ముదిరాజ్, అధ్యక్షులు ఒరగంటి మహేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీనివాస్ గౌడ్, పుర ప్రముఖులు బత్తుల విప్లవ్, ఉడుగు వెంకటేష్ గౌడ్, కాసుల వెంకటేశం, మునుకుంట్ల సత్యనారాయణ, జంగయ్య, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, అన్నమోని గోవిందరాజ్, గోషిక నరేందర్, మచ్చేందర్, బొబ్బిళ్ళ రాజేందర్, కాలేశ్వర్, ఎరసాని సతీష్, ఉత్సాహ కమిటీ సభ్యులు సందీప్, బొబ్బిళ్ళ ఉత్తేజ్, ఒరగంటి వరుణ్, పెద్దగోని వర్షిత్, ఒరగంటి లక్కీ పట్టణ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్కుడు పెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు.

డాక్టర్ జ్యోతి మేడం ఆధ్వర్యంలో.

**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 5.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వరకుడు పెల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ జ్యోతి మేడం ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు వేడుకలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో జ్యోతి మేడం సొంత నిధులతో స్టాపు కు చీరలు పంపిణీ చేసినారు. సొంత నిధులతో మేము బతుకమ్మ సంబరాలు ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తామని ఆమె మీడియాతో మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో సుకన్య రమణ జితేందర్ రెడ్డి రాధిక రెడ్డి ఆయాలు స్టాఫ్ నర్సులు అందరూ బతుకమ్మ సంబరాలలో పాల్గొని ఘనంగా నిర్వహించినారు.



# 2వ రోజు కొనసాగిన ఈపి ఆపరేటర్ టెస్ట్




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),అక్టోబర్ 05,** 2వ రోజు కొనసాగిన మణుగూరు ఏరియా పీకే ఓ సి -2 బేస్ వర్క్ షాప్ నందు శనివారం కొత్తగూడెం రీజియన్ స్థాయిలో విధులు నిర్వహిస్తు, తగిన అర్హత గల "డి" గ్రేడ్ ఈ పి ఆపరేటర్లకు సి గ్రేడ్ పదోన్నతుల ఖాళీల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ఏరియా ఎస్ఓ టు జిఎం డి శ్యామ్ సుందర్ ముఖ్య అత్యధిక పాల్గొని మాట్లాడుతూ.. కొత్తగూడెం రీజియన్ స్థాయిలో మణుగూరు, కొత్తగూడెం మరియు ఇల్లెందు ఏరియాలలో పనిచేస్తు మూడు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసి దరఖాస్తు చేసుకున్న డి గ్రేడ్ ఆపరేటర్లు ఈ ఇంటర్వ్యూలకు 17 మంది హాజరయ్యారని వారికి మౌఖిక మరియు ప్రాక్టికల్ టెస్టులు నిర్వహించడం జరిగిదని ఆయన తెలిపారు. సీనియారిటీ ప్రామాణికం అయినప్పటికీ పనిలో అంకితభావం ఎలాంటి ప్రమాదాలకు తావివ్వకుండా యంత్రాలు నడపడం, భారీ యంత్రాలకు సంబంధించిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పై సరైన అవగాహన కలిగి ఉండటం, సరైన డ్రైవింగ్ పై చక్కని అవగాహన, అనుకొని అగ్ని ప్రమాదాలు లేదా ప్రమాదాలు సంభవిస్తాయన్న సందర్భంలో తనని తను కాపాడుకుంటూ యంత్రాన్ని కూడా ఎలా కాపాడాలి అనే అంశంపై సరైన అప్రమత్తత వంటి అంశాలపై ఆపరేటర్లు ఎంత మేరకు అవగాహన కలిగి ఉన్నారు అనేది గీటురాయిగా 3వ మరియూ చివరి రోజైన నేడు ఈ ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిదని ఆయన తెలిపారు.

ఏరియా ఎస్ఓ టు జిఎం డి శ్యామ్ సుందర్ పర్యవేక్షణలో మొత్తం 36 మంది అభ్యర్థులకు గాను నిర్వహించిన ఈ టెస్ట్ కు 35 మంది హాజరు అయ్యారు. కంపెనీ నిభందనల కు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించబడిన ఈ టెస్ట్ లో అభ్యర్థుల ప్రతి భాపాటవాల ప్రాది పదికన మెరిట్ లో వచ్చిన అభ్యర్డుల ను కార్పొరేట్ స్థాయిలో ఎంపిక చేసి ఆయా అభ్యర్డుల కు త్వరలో సమాచారం అందించడం జరుగుతుంది.

ఈ కార్యక్రమంలో డిజిఎం(పర్సనల్) ఎస్ రమేష్, ప్రాజెక్ట్ ఇంజినీర్ టి. వీరభద్రుడు, ఎస్ఈ(ఈ,ఎం) సుదర్శన్ రెడ్డి, ఎస్ ప్రవీణ్ కుమార్, డివై.పిఎం కృష్ణ, డివై.ఎస్ఈ (ఈ,ఎం) సిహెచ్ వెంకటేశ్వర్లు, డివై.పిఎం ఎస్ ప్రవీణ్ కుమార్, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస , డిప్యూటీ సూపరింటెండెంట్ గురు ప్రసాద్ , తదితరులు పాల్గొన్నారు.

## కళ్ళు గీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచం కిట్ పంపిణీ.

- కార్యక్రమంలో పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 05,** శనివారం ఆర్డీవో కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ కల్లు గీత కార్మికుల సహకర ఆర్థిక సంఘము అధ్వర్యం లో కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచం కిట్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ గౌడ్ వృత్తి చేసుకునే వారు 15 కిట్లను పంపిణీ చేశారు.సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఎవరికి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా చేతివృత్తులు చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ని భద్రది కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ నూతన గౌడ సంఘం అధ్యక్షుడు అందెం గంగరాజు అధ్వర్యం లో శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో దామోదర్ రావు గారు, ఎక్సైజ్ ఎస్ ఐ అల్లూరి సీతరామ రాజూ, డిస్టిక్ బిసి డెవలప్మెంట్ ఆఫీసర్ ఈ. ఇందిరా, అస్టిసెంట్ బిసి డెవలప్మెంట్ ఆఫీసర్ విజయలక్ష్మి,మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, ఎండి నవాబ్,రత్నం రజనీకాంత్, చుక్కా సుధాకర్, భీమవరపు వెంకటరెడ్డి,రాజశేఖర్ యూత్ నాయకులు గాడి విజయ్,పుల్లగిరి నాగేంద్ర, జమిర్, గౌడ్ సంఘం జిల్లా అధ్యక్షులు గంగారాజు గౌడ్, దుమ్ముగూడెం మండల గౌడ్ సంఘం అధ్యక్షులు వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు






**సి కే న్యూస్ ( సంపత్) అక్టోబర్ 05:**స్థానిక వైయస్సార్ ఫంక్షన్ హాల్ లో శ్రీ చైతన్య జూనియర్ కళాశాల స్వాగత వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ చైతన్య జూనియర్ కళాశాల చైర్మన్ గడ్డం శ్రీనివాస్, వైస్ చైర్మన్ బచ్చు రాజేశ్వర్ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా కీలకమైందని ఈ దశలోనే విద్యార్థులు ఉన్నత పౌరులుగా ఎదగాలని అన్నారు. శ్రీ చైతన్య జూనియర్ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ..మీ లక్ష్యాలను సాధించినప్పుడే జీవితం సార్థకం అవుతుందని ప్రతి విద్యార్థి వారి యొక్క లక్ష్యాలను ఎంచుకొని నెరవేర్చుకోవాలని తద్వారా ఉన్నత స్థాయికి ఎదుగుతారని అన్నారు.ప్రిన్సిపల్ ఆంబోజు మల్లేష్ మాట్లాడుతూ..శ్రీ చైతన్య కళాశాల విద్యార్థులు యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయిలో ర్యాంకులు సాధించారని ప్రతి సంవత్సరం రాష్ట్ర ర్యాంకులు సాధించడంలో మా శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ముందుంటుందని అన్నారు.ఈ కార్యక్రమమునకు శ్రీ చైతన్య జూనియర్ కళాశాల చైర్మన్ గడ్డం శ్రీనివాస్,వైస్ చైర్మన్ బచ్చు రాజేశ్వర్ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తో పాటు ప్రిన్సిపల్ అంబోజు మల్లేష్, డైరెక్టర్ యంపల్ల కొండల్ రెడ్డి ,కొరటికంటి శ్రీధర్ అధ్యాపకులు సదానందం, శ్రీకాంత్,రాము, శైలేష్ ,మురళీ,రఫీ, శ్రీలత, పసల బాలరాజ్,చైతన్య,భవిత విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విద్యార్థుల ఆటపాటలతో రోజంతా ఉత్సాహంగా గడిపారు.




## ఇకపై రోజుకు 2 లక్షల 10 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరపాలి.

- ఓపెన్ కాస్ట్ లో ఉన్న నీటిని పూర్తిగా తొలగించాలి.
- రోజుకు 15 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలి.
- అన్ని ఏరియాలో జనరల్ మేనేజర్లకు సింగరేణి సిఎండీ ఎన్.బలరామ్ ఆదేశం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), అక్టోబర్ 05,** వర్షాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో నిర్దేశిత వార్షిక ఉత్పత్తి లక్ష్యాలు సాధించడం కోసం ఇకపై రోజుకు కనీసం రెండు లక్షల పదివేల టన్నుల బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా జరపాలని, 15 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ ను తొలగించాలని సింగరేణి సిఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు .శనివారం మధ్యాహ్నం ఆయన హైదరాబాద్ సింగరేణి భవన్ నుండి అన్ని ఏరియాల జనరల్ మేనేజర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బొగ్గు ఉత్పత్తి, రవాణాపై సమీక్ష నిర్వహించారు .

భారీ వర్షాల కారణంగా ఓపెన్ కాస్ట్ గనుల్లో ఇంకా పెద్ద ఎత్తున నిలువ ఉన్న నీటిని యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని, అవసరమైతే అదనపు పంపులు వినియోగించాలని ఆదేశించారు. తద్వారా నిర్దేశిత ఓవర్ బర్డన్ తొలగింపు, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధించడం సాధ్యమవుతుందన్నారు. అన్ని ఏరియాల జీఎం లు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అలాగే బొగ్గు నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, వినియోగదారుల విశ్వాసాన్ని మరింతగా చూరగొనాలని సూచించారు. ఈ ఏడాది ప్రారంభం కావాల్సిన నైనీ బొగ్గు బ్లాక్, వీకే ఓపెన్ కాస్ట్, రొంపేడు ఓపెన్ కాస్ట్, గోలేటి ఓపెన్ కాస్ట్ గనులకు సంభందించి ప్రాథమిక అటవీ పర్యావరణ అనుమతులను సాధించటం జరిగిందని కనుక గనుల ప్రారంభానికి తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇప్పటి వరకు ప్రతీ ఏరియా సాధించిన ఉత్పత్తి లక్ష్యాలను సమీక్షించారు. ఇప్పటికే అర్థ సంవత్సరం పూర్తయిన సందర్భంగా మిగిలిన తెరిపి కాలంలో ఇచ్చిన లక్ష్యాలను దాటి ఉత్పత్తులు సాధించాలన్నారు. ఏరియా జనరల్ మేనేజర్లు సూచించిన కొన్ని సమస్యలపై తక్షణమే స్పందిస్తూ వాటి పరిష్కారం కోసం వెంటనే ఆదేశాలు జారీ చేశారు.

ఈ సమావేశంలో ఆయనతోపాటు డైరెక్టర్లు డి. సత్యనారాయణ రావు, జి.వెంకటేశ్వర రెడ్డి, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎస్.డి.ఎం.సుభాని, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ రవిప్రసాద్, జనరల్ మేనేజర్ సి. పి. పి. పి.రవికుమార్, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, వివిధ విభాగాల కార్పొరేట్ జనరల్ మేనేజర్లు ఈ సమీక్షలో పాల్గొన్నారు

## దొడ్డిపట్ల కోటేష్ నూతన కారును డ్రైవింగ్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 05,** భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్కే షాపింగ్ మాల్ అధినేత, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్ నూతన ఇన్నోవా కారు ను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కారు డ్రైవింగ్ చేసారు...

అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కోటేష్ ను అభినందించారు... ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎండి నవాబ్, మామిడి పుల్లారావు, భీమవరపు వెంకటరెడ్డి, పుల్లగిరి నాగేంద్ర, చింతిడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు...

## కొత్త కాలనీ అభివృద్ధిపై దృష్టి సారించిన ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు...

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 05,**భద్రాచల శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాస్ రెడ్డితో కలిసి కొత్త కాలనీ ఏరియాను సందర్శించారు.

ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, కొత్త కాలనీ వాస్తవ్యురాలు రాజ్యం అభ్యర్థన మేరకు సిసి రోడ్లు డ్రైన్లు సమస్యను సంబంధింత అధికారులతో మాట్లాడి వెంటనే మంజూరు చేశారు రెండు మూడు రోజుల్లో ఆ పనుల శంకుస్థాపనకు మరల వస్తానని ఆయన తెలిపారు.కొత్త కాలనీ నందు ఉన్న ముత్యాలమ్మ తల్లి వారి ఆలయ గోపుర నిర్మాణానికి శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు విరాళాన్ని ఆలయ కమిటీ వారికి అందజేశారు.



## వెంకటస్వామి నిస్వార్థంగా రాజకీయ జీవితంలో ఎంతోమందికి సేవ చేసి యావత్తు జాతికి ఆదర్శ ప్రాయంగా నిలిచారు.

అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ ( రెవెన్యూ )తెలిపారు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 05,**

శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో వెంకటస్వామి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ డి. వేణుగోపాల్ వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ వెంకటస్వామి జయంతి ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించుటకు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో వెంకటస్వామి సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలు నేటి తరాలకు మార్గదర్శకమని తెలిపారు.స్వర్గీయ వెంకటస్వామి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో వివిధ శాఖల మంత్రిగా పనిచేశారని, ప్రజలకు విశేష సేవలు అందించారని, ఆయన త్యాగం, అంకిత భావం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి చిరస్థాయిగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిపాలన అధికారి రమాదేవి, ఎల్ డి ఎం వెంకటరామిరెడ్డి, జిల్లా ఆడిట్ ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి, తాసిల్దార్ రమేష్, డి ఎం ఓ త్రినాథ్ బాబు, శ్రీనివాసరావు ఏటీవో, డి సెక్షన్ సూపరింటెండెంట్ యాసీన్ తదితరులు పాల్గొన్నారు.

## ధరల నియంత్రణ ప్రభుత్వ కనీస బాధ్యత

- పెరిగిన ధరలతో, పండగ పూట పస్తులేనా?
- పేద, మధ్యతరగతి ప్రజలకు తప్పని అప్పుల తిప్పలు.






**సీ కే న్యూస్ :** ప్రతి పక్షం లో ఉన్నప్పుడు ధరల విషయంలో ఆందోళనలు చేసి, రోడ్ల పైకి వచ్చి ఉద్యమాలు చేపట్టిన పెద్దలే అధికారం లోకి రాగానే మారిపోతున్నారు.

ఇటీవల అదుపు లేకుండా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలతో అన్ని వర్గాల ప్రజలు విలవిల్లాడిపోతున్నారు. ముఖ్యంగా పండుగ సీజన్ లో ప్రజల అవసరాలను ముందుగానే పసిగట్టిన వ్యాపారులు ఒక వ్యూహం ప్రకారం వస్తువుల కృత్రిమ కొరత సృష్టించి, ఇష్టానుసారం ధరలు పెంచుతూ లక్షలు గడిస్తున్నారు. ఏ వస్తువు ధర ఎప్పుడు పెరుగుతుందో, ఎప్పుడు తగ్గుతుందో అర్థం కావడం లేదు. గత మూడు నాలుగేళ్లుగా వరి ధాన్యం అధిక దిగుబడులు వచ్చాయి. నిల్వ చేద్దామంటే గిడ్డంగులు కూడా సరిపోవడం లేదు. కానీ ప్రస్తుతం బియ్యం ధర మునుపెన్నడూ లేని విధంగా కిలో బియ్యం అరవై రూపాయలకు చేరింది. ఒక్క బియ్యం మాత్రమే కాదు పప్పు దినుసులు,మిర్చి, వంటనూనె ల ధరలు ఆకాశాన్ని తాకాయి. పేద, మధ్యతరగతి, సామాన్యులు రాబోయే దసరా పండుగ సందర్భంగా కావాల్సిన సరుకులు కొని సంతోషంగా పండుగ జరుపుకోనే స్థితిలో లేరు.

ముడి, రిఫైండ్ వంటనూనె ల పై కేంద్రం దిగుమతి సుంకాన్ని ఒక్కసారిగా 20 శాతం వరకు పెంచడంతో వంటనూనెల ధరలు ఒక్కసారిగా పెరిగాయి. పామోలిన్, సోయా, సన్ ఫ్లవర్ , సహా వివిధ రకాల నూనె లపై ఈ భారం పడనుంది. వీటి ముడి నూనె లపై ఇప్పటివరకు సుంకం ఉండేది కాదు. ఇప్పుడు సుంకం ఏకంగా 20 శాతం విధించడం వల్ల పేద మధ్యతరగతి ప్రజలపై అధిక భారం పడనుంది. రాష్ట్రంలో ప్రస్తుతం వంటనూనె ధర లీటరుకు 20 నుండి 40 రూపాయలు పెరిగింది. అల్లం కిలో 100 నుండి -150 కి , వెల్లుల్లి కిలో 300 నుండి -360, ఎండుమిర్చి కిలో 200 నుండి 240కి, కందిపప్పు కిలో 150 నుండి 175 కి, మినపప్పు కిలో 135 కు చేరింది . అలాగే పెసరపప్పు కిలోకు 30 రూపాయలు, ఉల్లిపాయలు కిలో 60 రూపాయలకు చేరింది. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు జన జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి.

పెరిగే ధరలను నియంత్రించాలి
కొడారి వెంకటేష్
వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు

సి కే న్యూస్ (సంపత్) అక్టోబర్ 05

రోజు రోజుకు పెరిగి పోతున్న నిత్యావసర వస్తువుల ధరల ప్రభావం బడుగు ,పేద వర్గాల ప్రజలే కాదు మధ్యతరగతి ప్రజలకు కూడా భారం కానుంది.వ్యవసాయ మార్కెట్ పాలకులు,సివిల్ సప్లయ్,తూనికలు కొలతల శాఖ అధికారులు స్పందించి పెరిగే ధరలను అదుపు చేయాలి. నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ పద్ధతులను ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేయాలి.పేద మధ్యతరగతి ప్రజలకు అండగా ఉండాలి.కృత్రిమ కొరతను సృష్టించే, వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. కల్తీకి పాల్పడే వ్యాపారులపై ఉక్కు పాదం మోపాలి.

## ఉపాధ్యాయ ఎంపిక కోసం అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ప్రక్రియపూర్తి

జిల్లా కలెక్టర్ హనుమంతు కె. జండగే



**సి కే న్యూస్ (సంపత్) అక్టోబర్ 05:** ఉపాధ్యాయ ఎంపిక 2024 కోసం అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ప్రక్రియ
పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ హనుమంతు కె. జండగే అన్నారు. శనివారం రోజున భువనగిరి పట్టణంలోని వెన్నెల కళాశాల లో ఏర్పాటు చేసిన డియస్సీ -2024 లో అర్హత సాధించిన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన చివరి రోజున కావడం తో జరుగుతున్న తీరు ను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఉపాధ్యాయ నియామక ప్రక్రియ కి సంబందించి అర్హత సాధించిన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన పూర్తి చేయడం జరిగిందని, యాదాద్రి భువనగిరి జిల్లాకు 277 పోస్ట్ లు భర్తీ చేయవలసి ఉండగా ఆందుకు గాను 1:3 నిష్పత్తిలో 672 మంది అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగింది, కాగా 627మంది అభ్యర్థులు మాత్రమే ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మాట తప్పని మడమ తిప్పని నాయకుడు..

- గ్రామ ప్రజలకు డీజే సౌండ్ బాక్సు అందజేత..
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 05,**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం అనంతారం గ్రామ పంచాయతీలోని అల్లెరుగూడెం గ్రామ ప్రజలకి ఆనాడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు గెలుపు కొరకు ప్రచారంలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం గ్రామ ప్రజలకి డిజె సౌండ్ బాక్స్ లు అందించి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మాట తప్పని మడమ తిప్పని నాయకుడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లిసయ్యద్ ఇక్బాల్ హుస్సేన్.
ఈ కార్యక్రమంలో మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు,మండల యువజన అధ్యక్షులు కునుసోత్ సాగర్, మండల మహిళా అధ్యక్షురాలు చందా రత్నమ్మ మాజీ ఎంపిటిసి బిజ్జ రామనాథం , మాజీ సర్పంచ్ మోకాళ్ళ పాపారావు ,మండల నాయకులు బరపాటి వెంకన్న,భూక్యా అర్జున్, అత్తె సారయ్య ,అత్తె వెంకటేశ్వర్లు , దొంతు మల్లయ్య, గాంధర్ల రామనాథం, చెన్యూరి రవీందర్ ,గోగు కిరణ్,పెద్దలు గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు...

## భద్రాచల ఐటీడీఏలో మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి.

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 05,**
రాజకీయవేత్త, మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి ని పురస్కరించుకుని ఆయన సేవలను స్మరించుకుంటూ, ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నామని,వెంకటస్వామి రాష్ట్ర రాజకీయాలలో ప్రత్యేక స్థానం సంపాదించుకుని, సామాజిక సంక్షేమానికి అంకితమై సేవ చేసిన నాయకుడిగా చరిత్రలో నిలిచారని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు.
శనివారం ఐసిడిఎ సమావేశం మందిరంలో మాజీ లోక్ సభ సభ్యులు జి వెంకటస్వామి జయంతి సందర్భంగా ఐటీడీఏ యూనిట్ అధికారుల సమక్షంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వెంకటస్వామి తన రాజకీయ జీవితం ద్వారా పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన గడ్డం వెంకట స్వామి దళితుల హక్కుల కోసం నిరంతరం పోరాడారని, సామాజిక, ఆర్థిక రంగాల్లో సమానత్వం కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికి నిలిచేలా ఉంటుందని,పేదలకు న్యాయం జరిగేలా ఆయన చేపట్టిన చర్యలు ఎన్నో జీవితాలకు మార్గదర్శకంగా నిలిచాయని,
ఆయన విద్య, ఉద్యోగ రంగాల్లో చేసిన సంస్కరణలు ఇప్పటికీ అమలు చేయబడుతూ, ఎంతో మందికి లాభ పడుతున్నాయని అన్నారు. ఆయన మంత్రిగా ఉన్న సమయంలో ప్రజల కష్టసుఖాలను తీర్చేందుకు పాటుపడిన తీరు ప్రజలకు మరపురాని దారి చూపిందని, ఈ సందర్భంగా, యువత ఆయన ఆశయాలను అనుసరించి, సమాజ సేవలో భాగస్వాములు కావాలని కోరుకుంటున్నామని. గడ్డం వెంకటస్వామి జీవితం, ఆయన కృషి, స్ఫూర్తి ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచి ఉంటుందని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏవో సున్నం రాంబాబు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఆర్సిఓ గురుకులం నాగార్జున రావు, ఏపీఓ పవర్ మునీర్ పాషా, ఎస్ఓ ఉదయ్ కుమార్, ఏడి అగ్రికల్చర్ భాస్కరన్, ఏ సి ఎం ఓ రమణయ్య, జి సి డి ఓ అలివేలు మంగతాయారు, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ మరియు వివిధ విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గడ్డం వెంకటస్వామి జయంతి వేడకను నిర్వహించిన కొత్తగూడెం ఏరియా సింగరేణి యామాన్యం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 05,** కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయము నందు స్వర్గీయులు గడ్డం వెంకటస్వామి జయంతి వేడకను నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ గడ్డం వెంకటస్వామి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఉమ్మడిగా ఉన్నప్పుడు వారు భారత పార్లమెంట్ సభ్యుడిగా, ఆంధ్రప్రదేశ్ లోని పెద్దపల్లి లోక్ సభ నియోజకవర్గ నుండి ప్రాధాన్యం వహించారు. వారు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యుడు, అలాగే పెద్దపల్లి లోక్ సభ సభ్యుడిగా పెద్దపల్లి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నప్పుడు వివరించారు. భారత జాతీయ కాంగ్రెస్ సభ్యులుగా కూడా వివరించాలని వెంకటస్వామి గారు "కాక" గా అందరికీ సుపరిచితులని తెలియజేశారు.
ఆయన భారత స్వతంత్ర సంగ్రామంలో నుండి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వరుకు ఎన్నో లాఠీ దెబ్బలు తట్టుకొని, నిరోధాలు నిర్బంధాలను చవిచూసి తుపాకి గుండ్లకు ఎదురు నిలిచి జైలు గోడలను తరగతి గదులుగా భావించి, కష్టనష్టాలు ఓర్చి పేదలకు పెద్ద దిక్కుగా నిలిచారని అన్నారు.
దేశంలో ఎక్కడా లేని విధంగా పేదల కోసం 1949లో మొదటిసారి జాతీయ గుడిసెల సంఘం స్థాపించి హైదరాబాద్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన బషీర్ బాగ్ పోరాటాన్ని మూడు లక్షల మందితో నిర్వహించి వేలాది ఎకరాల భూమిని నాలుగు లక్షలకు పైగా నిరుపేద కుటుంబాలకు అందించారని అందుకే వారిని గుడిసెల వెంకటస్వామి అని కూడా పిలిచేవారు అని తెలియజేశారు.
సిర్పూర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం తదనంతరం ఐఎన్‌టీయుసీ వైస్ ప్రెసిడెంట్ గా, రాష్ట్ర అధ్యక్షుడిగా, కార్మిక నేతగా నిర్మాణ కార్మికులతో కలిసి పోరాటాలు చేయడం, సిద్ధిపేట నుండి ఎంపీగా గెలిచి తెలంగాణ ఇవ్వాలని పార్లమెంట్ వేదికగా గళం వినిపించారు. జెనీవాలో జరిగిన అంతర్జాతీయ కార్మిక సంస్థ సదస్సులో పాల్గొన్నారు. కేంద్ర కార్మిక పునరావాస పౌరసరఫరాల శాఖ సహాయ మంత్రిగా, పీసీసీ అధ్యక్షుడిగా, పెద్దపల్లి ఎంపీగా గెలిచి కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయ మంత్రిగా, కేంద్ర జౌళి




శాఖ మంత్రిగా (స్వతంత్ర హోదా) బాధ్యతలు చేపట్టారని అన్నారు.
ప్రపంచంలోనే మొదటిసారిగా ప్రైవేట్ కార్మికుల కోసం పెన్షన్ పథకం అమలు చేశారు. అలాగే సింగరేణి కార్మికులతో పెనవేసుకున్న పేగు బంధం కాకాది కార్మికుల కోసం కాకా ఎంతో కష్టపడ్డారని, కార్మికులు కార్మిక ప్రాంత ప్రజలు నేటికీ వారి కుటుంబాన్ని గుండెల్లో పెట్టి చూసుకుంటున్నారని, 1990ల్లో నష్టాల్లో కూరుకుపోయిన సింగరేణి సంస్థ మూతపడే స్థితికి చేరుకుంటున్న సమయంలో కాకా ప్రత్యేక చొరవ చూపి ఎన్‌టీపీసీ ప్రతినిధులతో మాట్లాడి 400 కోట్ల రూపాయల రుణం అందించడంతో సిరుల మాగాణిగా సింగరేణి నిలిచిందని అన్నారు.
బాబా సాహెబ్ అంబేద్కర్‌తో కాకాకు నేరుగా పరిచయం, ఆయన అడుగుజాడల్లో నడిచి వారి మాటలకు అక్షర రూపం ఇస్తూ బడిపిల్లలకు బాసటగా నిలుస్తూ, కళాశాలను నిర్మించి గత ఐదు దశాబ్దాలుగా ఎంతో మందికి ఉచిత విద్యను అందించారని, ఇలా అనునిత్యం పేద ప్రజలకు చేయూత నిచ్చిన కాకా ఎనిమిది పదుల వయస్సులో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చూసి 2014 డిసెంబర్ 22న తుదిశ్వాస విడిచారని అన్నారు.
తండ్రి మరణం తర్వాత కూలీగా తన ప్రస్థానం మొదలు పెట్టి 'దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్' అని ప్రజల కోసం పనిచేసి పరితపించిన నేత అని వారు దేశ చరిత్రలో చెరగని ముద్ర వేసుకున్న తీరు అందరికీ ఆదర్శం అని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో జిఎం గారితో పాటు ఎస్ ఓ టు జిఎం జి.వి. కోటి రెడ్డి, కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జై గట్టయ్య, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, ఎజిఎం(సివిల్) సిహెచ్ రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, పివికె.5 ఇంక్లైన్ ఏజెంట్ బి రవీందర్, డీజీఎం (ఐఈడి) ఎన్.యోహాన్, సీనియర్ పిఓ ఎం. మురళి, ఐటీ మేనేజర్ కే. శేషాశ్రీ జిఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీలు కే.సౌజన్య, సిహెచ్ సాగర్ మరియు జిఎం కార్యాలయంలోని ఇతర ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

## మున్నేరు వరద ప్రవాహానికి నిరాశ్రాయులు అయ్యిన శ్రీ రామ్ ఫైనాన్స్ ఉద్యోగులకు బాసటగా నిలిచిన సంస్థ.





### నిత్యావసర సామాగ్రి మరియు ఎలక్ట్రానిక్ గృహా పకరణ వస్తువులు వితరణ.

**సీ కే న్యూస్ ఖమ్మం ప్రతినిధి,అక్టోబర్ 05,** శ్రీ రామ్ ఫైనాన్స్ సంస్థ పురోభివృద్ధికి మూల స్తంభాలైన ఉద్యోగులకు మున్నేరు వరద ప్రవాహనికి ఇబ్బందికరమైన పరిస్థితులు తలెత్తిన సందర్భాలలో సంస్థ యాజమాన్యం వారిని తమ సొంత కుటుంబ సభ్యులుగా భావించి వారికి వివిధ రూపాల్లో సహాయ సహకారాలు అందించారు శ్రీ రామ్ ఫైనాన్స్ తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ జి నరసింహారావు మాట్లాడుతూ ఖమ్మం నగరంలోని కొన్ని ప్రాంతాలలో సంభవించిన మున్నేరు వరద విపత్తుతో గృహపకరణాలను కోల్పోయిన 32 మంది ఉద్యోగులకు 16 లక్షల రూపాయలు విలువ గలిగిన వస్తువులను వైరా రోడ్ లోని శ్రీ రామ్ ఫైనాన్స్
ఖమ్మం జోనల్ ఆఫీస్ నందు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఉద్యోగుల భద్రత తమ ప్రధాన బాధ్యత అని వివరించారు వరదల వల్ల తమ సంస్థ ఉద్యోగులు తీవ్ర కష్టనష్టాలు ఎదుర్కోవడం తమ సంస్థ యాజమాన్యాన్ని చాలా బాధించిందన్నారు ఇటువంటి సందర్భాలలో ఆర్థిక సహాయం కంటే గృహోపకరణాలు ఇవ్వడమే సముచితమని యాజమాన్యం భావించిందని పేర్కొన్నారు రిఫ్రిజిరేటర్, టీవీ,గ్యాస్ పొయ్యి, రైస్ కుక్కర్, కుర్చీలు, మిక్సీ, గ్రైండర్ వంటి నిత్య వినియోగ వస్తువులను సంస్థ యాజమాన్యం ఇచ్చేందుకు నిర్ణయం తీసుకోవడం ఉద్యోగుల పట్ల సంస్థకు ఉన్న గౌరవాన్ని నిబద్ధతను తెలియజేస్తుందన్నారు తమ ఉద్యోగులు కూడా నిరంతరం సంస్థ అభివృద్ధికి కోసం పనిచేయాలని సూచించారు ఇతర సంస్థల వలే కాకుండా శ్రీరామ్ సంస్థ దేశవ్యాప్తంగా తమ శాఖలలో బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగి పట్ల ఇదే రకమైన భావన కలిగి ఉందన్నారు శ్రీ రామ్ ఫైనాన్స్ కుటుంబంలో సభ్యులుగా ఉన్న ప్రతి ఉద్యోగికి ఆర్థిక భరోసా కల్పించేందుకు సంస్థ యాజమాన్యం కట్టుబడి ఉందని తెలిపారు. వరద బాధితులకు సహాయం చేయాలంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు సంస్థ యాజమాన్యం ముఖ్యమంత్రి సహాయ నిధికి కోటి రూపాయలను విరాళం ఇచ్చిందని చెప్పారు. కార్యక్రమంలో సంస్థ వైస్ ప్రెసిడెంట్ నరసింహారావు. అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ సురభి శేఖర్ శ్రీనివాసరెడ్డి. జనరల్ మేనేజర్ వాసుదేవరావు డీ జీ ఎమ్ సుధాకర్. ఆర్ బీ రామారావు. జగన్ రెడ్డి ఏ జీ ఎమ్ రాజ్ కుమార్. ఇమాంపాషా. భక్త వత్సలరావు. శ్రీనివాస్. వీరశేఖర్. జయ ప్రకాష్. విజయ్ కుమార్.మరియు మేనేజర్స్ అండ్ సిబ్బంది పాల్గొన్నారు సంస్థ ఉద్యోగులు హర్షతిరేఖం వ్యక్తం చేసారు.

## సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు మోడెం వంశీకి, 50 వేల రూ" ఆర్థిక సహాయం అందించిన ఐటీసీ సంస్థ.

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 05,** భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మోడం వంశి అనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు, ఇటీవల యూరప్ ఖండంలోని మాల్టా దేశంలో జరిగిన అంతర్జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొని ఇండియాకు బంగారు పతకం తీసుకురావడం జరిగింది. కాగా అక్టోబర్ 4 నుంచి 13 వరకు సౌత్ ఆఫ్రికాలో ని సన్ సిటీలో జరిగే కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు మోడెం వంశీ ఎంపిక అవడం జరిగింది. ఈ పోటీలకు రానుపోను ఖర్చులకు కాను 1,60,000 రూపాయలను పవర్ లిఫ్టింగ్ ఇండియాకు చెల్లించవలసి ఉంది. రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి చొరవతో పట్నం అనుష రెడ్డి గారు లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించారు. కాగా ఈరోజు ఐటీసీ సంస్థ తరఫున ఐటిసి హెడ్ చంగల్ రావు 50 వేల రూపాయలను జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వారికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వారు ఐటీసీ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ హెడ్ చంగల్ రావు టి ఎన్ టి యు సి యూనియన్ ప్రెసిడెంట్, కనక మేడల హరిప్రసాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జీవి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, ( జీవన్ హాస్పిటల్), కోశాధికారి మహంతి వెంకట కృష్ణాజి ( నేషనల్ పవర్ లిఫ్టర్) తదితరులు పాల్గొన్నారు..



## మాలమహానాడు ఆధ్వర్యంలో ఘనంగా గడ్డం వెంకటస్వామి జయంతి కార్యక్రమం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 05,** శనివారం మాజీ కేంద్ర మంత్రి వర్యులు దళిత బిడ్డ అమరజీవి గడ్డం వెంకటస్వామి (కాకా) జయంతి సందర్భంగా భద్రాచలం స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్విట్స్ పంచడం జరిగింది అనంతరం భద్రాచలం ఏరియా ఆస్పత్రిలో బాలింతలకు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పౌల్ రాజు మాట్లాడుతూ వెంకటస్వామి సేవలు మరువలేనివని ఆయన నిరుపేదల పక్షాన నిలిచిన మహానుభావుడు దళిత జాతి గౌరవాన్ని పెంచిన గొప్ప నాయకులు అని అన్నారు, ఆయన స్ఫూర్తితో నేటి యువత ముందుకు నడవాలని రాజకీయ పరంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమం లో డేగల వంశీ, డేగల శివ, ఎ వి రావు, జె పి, అంకం కొండ, ప్రసాద్, పతకముడి లక్ష్మణ్ రావు, పలువురు కాకా అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ అమ్మవారి నవరాత్రుల సందర్భంగ అన్నదాన కార్యక్రమం






**సీకే న్యూస్ మాడుగులపల్లి అక్టోబర్ 5 :** మాడుగులపల్లి మండల కేంద్రంలోని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవాల లో భాగంగా మండల కేంద్రంలో కనకదుర్గమ్మ కాలనీ నందు దుర్గామాత కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన కనకదుర్గమ్మ దగ్గర శనివారం శ్రీ రేణుక ఎల్లమ్మ హాలో బ్రిక్స్ ప్రొప్రైటర్ భోవనగిరి సైదులు కవిత దంపతుల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనకదుర్గమ్మ అమ్మవారి దీవెనలు అందరిపై ఉండాలని సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత కమిటీ సభ్యులు కనకదుర్గమ్మ కాలని సభ్యులు పాల్గొన్నారు

# జీపే అధికారుల ఘరానా మోసం


# వారి టార్గెట్ల కోసం కస్టమర్లను మోసం చేస్తున్నారు




**చేగుంట అక్టోబర్ 05 (సీ కే)** మెదక్ జిల్లా, చేగుంట పట్టణ కేంద్రంలో శుక్రవారం నాడు జిపే బాక్స్ పెట్టుకోమని ప్రతి షాపు నందు తిరిగినారు. జీపే సౌండ్ బాక్స్ సూచనలు తెలపకుండానే వ్యాపారస్తులకు ఇన్స్టాల్ చేసి ఇస్తున్నారు. రోజువారి వాడే ఆన్లైన్ ట్రాన్సాక్షన్ మన అకౌంట్లో పడ్డాయో లేవో తెలుసుకోవడానికి జీపే అనే ఒక సౌండ్ బాక్స్ ని మనం వాడుతున్నాం. అయితే ఈ సౌండ్ బాక్స్ ఇచ్చే వ్యక్తులు ఎవరైతే మన దగ్గరికి వస్తారో ఆ వ్యక్తులు మనకి ఈ సౌండ్ బాక్స్ తీసుకోండి మీకు ఉచితంగా ఇవ్వబడుతుంది అని చెబుతున్నారు. కానీ అది ఒక పెద్ద అబద్ధం మరియు మోసం, ఎందుకంటే అలా చెప్పగానే మనం మొదటగా ఒప్పుకొని సరే మాకు సౌండ్ బాక్స్ ఇవ్వండి అని చెబుతాం, వాళ్లు వెంటనే చకాచకా సౌండ్ బాక్స్ ఇన్స్టాల్ చేసి ఒక 500 రూపాయలు మీరు అందులోకి వెయ్యండి మీ అకౌంట్ నుండి అని చెబుతారు. అలా ఎందుకు వేయాలి అని అడుగుతే అలా ?500 వేసినందుకు బదులుగా ఇంకొక 100 రూపాయలు మీకు బోనస్ గా పడుతాయి. వాటిని సెటిల్మెంట్ ద్వారా 600 మీ అకౌంట్ లోకి వేసుకోవచ్చు అని చెబుతున్నారు. కానీ ఇది నిజం కాదు, మనం వాడే ఈ సౌండ్ బాక్స్ ఇన్స్టాల్ చేసుకోవాలని చెప్పేసి మొదట మనకు ఫ్రీ అని చెబుతున్నారు. ఇన్స్టాల్ అయ్యాక మనకు తెలియకుండానే మనము అందులో వేసిన 500 రూపాయలు సారీ సారీ 504 రూపాయలు ఈ సౌండ్ బాక్స్ ఇన్స్టాల్ చేసినందుకు అని మెసేజ్ వస్తుంది. అలాగే వారు ఇంకొక అబద్ధం కూడా ఆడుతున్నారు దీనికి ఏమైనా నెలసరి అమౌంట్ కట్ అవుతాయా అంటే లేదు మీకు నెలకు 50 ట్రాన్సాక్షన్లు అయితే ఫ్రీ లేదంటే 49 రూపాయలు కట్ అవుతాయి అని చెబుతున్నారు. కానీ నిజానికి ప్రతిరోజు మనకు తెలియకుండానే మనకు కస్టమర్ల నుండి వచ్చే అమౌంట్ నుండి ఐదు రూపాయలు జీపే సౌండ్ బాక్స్ వాళు ్ళ కట్ చేసుకుంటున్నారు. మనకు అయిన ట్రాన్సాక్షన్ నుంచి. ఇలా మనకు గెలవకుండానే ప్రతిరోజూ ఐదు రూపాయల చొప్పున మనం జీపే సంస్థకు ఇస్తున్నాం అలా ప్రతి షాపు నుండి ఎంత మంది అయితే సౌండ్ బాక్స్ పెట్టుకున్నారో అంతమంది నుంచి డైలీ 5 రూపాయలు కట్ అవుతాయి. అనగా నెలకు 150 రూపాయలు కట్ అవుతాయి. నేను వారిని అడిగాను నేను 500 ఇందులో వేయించావు కదా నాకు 100 రూపాయలు బోనస్ అన్నావు కదా ఒకవేళ రాకపోతే నేను ఎవరిని అడగాలి అని నాకు నీ ఫోన్ నెంబర్ ఇవ్వండి అని అడిగితే ఒక నెంబర్ 9989101597 ఇచ్చాడు అతను. కాని అది అతని నెంబర్ కాదు కంపెనీ వాళ్ళు వాళ్ళకి ఇచ్చిన నంబరు కావచ్చు, ట్రూ కాలర్ లో gpay gpay అని వస్తుంది. ఈ నెంబర్ ఇచ్చేసి దాన్ని స్విచ్ ఆఫ్ పెట్టుకుంటున్నారు. అ నెంబర్ కి మనము ఎన్నిసార్లు చేసినా కాల్ చేసిన స్విచ్ ఆఫ్ అని వస్తది సరే అది కాకుండా టోల్ ఫ్రీ నెంబర్ ఉంది కదా అని సౌండ్ బాక్స్ వెనకాల ఉన్న నెంబర్ కి కాల్ చేస్తే అది కూడా కలుస్తది కానీ ఎవరు దానిని లిఫ్ట్ చేయరు. ఒకవేళ మనకి బాక్స్ వద్దని అనుకుంటే దాన్ని అన్ఇన్స్టాల్ చేయాలి అనుకుంటే ఎవరికి చెప్పి మనం మన ఇన్స్టాల్ చేసుకోలేము. మన ట్రాన్సాక్షన్ నుంచి ప్రతిరోజు డైలీ 5 రూపాయలు కట్ అవుతూనే ఉంటాయి. కావున కొద్దిగా జాగ్రత్తగా వారు వస్తే వారిని గట్టిగా పట్టుకొని అన్ని అడగండి. ఈ విషయం అడుగుదామని వారికి ఫోన్ చేస్తే వారు లిఫ్ట్ చేయలేదు నేను వారికి వాట్సాప్ మెసేజ్ చేస్తే, ఏమని అంటున్నాడు అంటే నాకు పైనుండి టార్గెట్ ఉంది కాబట్టి నేను మీకు అబద్ధాలు ఆడి ఇలా సౌండ్ బాక్స్ ఇన్స్టాల్ చేసి వెళ్ళిపోతున్నామని చెప్పినాడు. ఇలా వారి ఉద్యోగం కోసం, లేదా వారి సౌలభ్యం కోసము మనకి మోసము చేస్తే ఎవరు బాధ్యులు దీనికి, మనమే కదా., ప్రతిరోజు వాళ్ళు ఇలా ఎంతమందిని మోసం చేస్తున్నారో తెలియడం లేదు. కాబట్టి మీరు జాగ్రత్తగా ఉండండి.

# బతుకమ్మ సంబరాలు పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీత మహేందర్ రెడ్డి

**సి కె న్యూస్ యాదగిరిగుట్ట (మధు) అక్టోబర్ 5 :** హైదరాబాద్ లో ని తెలంగాణ భవన్ లో శని వారం నర్వ హించిన బతుకమ్మ సంబరాల్లో మా జీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొని ఆడి పాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కతి సంప్రదాయా లకు ప్రతీ క బతుకమ్మ పండుగ అని ప్రపంచానికి తెలంగాణ సంస్కతిని చాటి చెప్పి న పండుగ బతుకమ్మ అని అన్నారు.




## 102 ప్రభుత్వ వాహనంలో టేకు కలప రవాణా.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 05,** దుమ్ముగూడెం మండలం జిన్నెలగూడెం గ్రామం నుంచి 102 ప్రభుత్వ వాహనంలో భద్రాచలం తరలిస్తున్న టేకు దిమ్మలను దుమ్ముగూడెం మండలం ములకపాడు వద్ద పట్టుకున్న అటవీశాఖ అధికారులు. 1 లక్ష విలువ గల 7 టేకు దిమ్మలను పట్టుకొని భద్రాచలం కలప డిపోకి తరలించిన అధికారులు.
102 వాహనంలో దిమ్మలు తరలిస్తున్న 102 డ్రైవర్ నవీన్ పరారీలో ఉండగా దిమ్మల తరలిస్తున్న మరో ఇద్దరిని పట్టుకున్న ఫారెస్ట్ అధికారులు.

## ఆదివారం రోజు యాదగిరిగుట్ట లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయనున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య.

**సి కె న్యూస్ యాదగిరిగుట్ట (మధు ) అక్టోబర్ 5**
రేపు అనగా తేదీ:06-10-2024 ఆదివారం రోజు మధ్యాహ్నం 2:30 నిమిషాలకు యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే. కార్యాలయంలో ఆలేరు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలకు సంబంధించిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య పంపిణీ చేయనున్నారు కావున.మీ మీ గ్రామాల లబ్ధిదారులకు సమాచారం అందజేసి ఈ కార్యక్రమానికి మీరు



హాజరు కాగలరు..


# దేవి శరన్నవరాత్రుల సందర్భంగా పెదవీడులో అన్నదానం



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య అక్టోబర్ 05:**దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా మూడవ రోజు శుక్రవారం మఠంపల్లి మండలంలోని పెదవీడు గ్రామంలో రామాలయం దగ్గర రామాలయం కమిటీ ఆధ్వర్యంలో శనివారం అమ్మ వారు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు.దుర్గా పూజ లు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని యువజన కాంగ్రెస్ జిల్లా కోఆర్డినేటర్ సుంకరి శ్రావణ్ కుమార్ యాదవ్,మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ కరీం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేశారు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## యాదాద్రిని దర్శించుకున్న ఎమ్మెల్యేలు



**సికే న్యూస్ యాదగిరిగుట్ట (మధు ) అక్టోబర్ 5 :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని శనివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణరెడ్డి. నర్సా పూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మా రెడ్డి కుంటుంబ సమేతంగా వేరు వేరు గా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూ జ ల్లో పాల్గొన్నారు. ఈసం దర్భంగా వారికి ఆలయం మర్య దాల తో స్వా గతం తెలిపి దర్శనం అనంతరం వేద ఆశీర్వచనాలు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో భాస్కరరావు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కు హర్షం ప్రకటించిన టి జె యు జిల్లా అధ్యక్షులు షానూర్



**సీకే న్యూస్ యాదగిరిగుట్ట (మధు )అక్టోబర్ 5 :**యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో స్థానిక రహదారి బంగ్లా లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టడం ప్రభుత్వం మానుకోవాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు తీర్పు ఇచ్చిన సందర్భంగా వారికి తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ తరుపున ధన్యవాదాలు తెలిపారు .
అభిషేక్ ఉపాధ్యాయ్ అనే జర్నలిస్టుపై యూ పి పోలీసులు నమోదు చేసిన కేసును పరిశీలిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేశారు .
జర్నలిస్ట్ అనే వ్యక్తికి విమర్శించడం , ప్రశ్నిచడం వారి డ్యూటీ అని అలా విమర్శించినంత మాత్రాన కేసులు పెట్టడం తప్పు అని వారి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలి గాని కేసులు పెట్టడం కరెక్ట్ కాదు అని చెప్పి ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడుతున్న జర్నలిజానికి అండగా నిలిచిన దేశంలోనే అత్యున్నత న్యాయస్థాన న్యాయమూర్తులకు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్. ఖాజా ఫసిఒద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్, కార్యవర్గ సభ్యులు గట్టికొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



**సి కే న్యూస్ యాదగిరి గుట్ట ( మధు ) అక్టోబర్ 5:** రాజపేట మండలంలో జ్వాల గ్రామంలో గొల్లపల్లి రాంరెడ్డి వాళ్ళ తండ్రి గొల్లపల్లి కృష్ణారెడ్డి ఇటీవల మరణించారు తన ఫోటో కి పూలమాలవేసి నివాళులర్పించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అలాగే వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాజపేట మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్ మాజీ మదర్ డైరీ డైరెక్టర్ వెంకటరామిరెడ్డి యూత్ అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ మండల సెక్రెటరీ జనరల్ సందీల భాస్కర్ మరియు ఉప్పలయ్య గజ్జల రాజు బాలనరసింహ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యాదగిరిగుట్ట గిరిప్రదక్షిణ



**సీకే న్యూస్ యాదగిరిగుట్ట (మధు )అక్టోబర్ 5 :**యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం లో శనివారం స్వామివారి జన్మ నక్షత్రాన్ని పురస్కరించు కుని గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయ ఈవో భాస్కర్ రావు కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. శ్రీ వారి కొండ చుట్టూ స్వా మి వారి నామ స్మరణ భజనలు చేస్తూ ప్రదక్షిణలు చేసి, స్వా మి వారిని దర్శించుకుని యొక్కు లు చెల్లించుకున్నారు. పాల్గొన్నారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# ఈషా ఫౌండేషన్ లో ఏం జరుగుతోంది...

తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూర్ లకు వచ్చేయడంతో సంచలనంగా మారింది. ఇటీవల సద్గురు వాసుదేవ్ పై చెన్నై హైకోర్టు తీవ్రంగా స్పందించింది. " జగ్గీ వాసుదేవ్ తన కుమార్తెకు వివాహం చేశారు. జీవితంలో బాగా స్థిరపడేలా సంపాదించారు. కానీ ఇతర మహిళల తమ భౌతిక జీవితాన్ని త్యాగం చేయాలని చెబుతున్నారు. ఇలా ఆయన ఎందుకు చేస్తున్నారు" జగ్గీ వాసుదేవ్ ను ఉద్దేశించి తమిళనాడు హైకోర్టు చేసిన వ్యాఖ్యలు ఇవి. జగ్గీ వాసుదేవ్ మనదేశంలో గాడ్ మ్యాన్ స్టేటస్ అనుభవిస్తున్నాడు. అలాంటి వ్యక్తిపై హైకోర్టు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఒకరకంగా సంచలనమే అని చెప్పాలి. జగ్గీ వాసుదేవ్ ఇద్దరు మహిళలను నిర్బంధించారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దానిపై చెన్నై హైకోర్టులో విచారణ జరుగుతుంది. ఈ విచారణ క్రమంలోనే హైకోర్టు వాసుదేవ్ పై సంచలన వ్యాఖ్యలు చేసింది.ఈ సమయంలో పోలీసులు ఈశా ఫౌండేషన్ కార్యాలయంలో తనిఖీలు మొదలుపెట్టారు.. వాస్తవానికి వాసుదేవ్ వివాదాలు ఎదుర్కోవడం కొత్త కాదు. ఆయన భార్య మరణించిన తీరు ఇప్పటికీ ఒక వివాదంగానే ఉంది. పర్యావరణం గురించి పదే పదే చెప్పే జగ్గీ వాసుదేవ్.. పర్యావరణ నిబంధనలు పట్టించుకోకుండానే ఈషా ఫౌండేషన్ భవనాలను నిర్మించాడనే విమర్శలు ఉన్నాయి. ఇక ఈషా ఫౌండేషన్ కార్యాలయంలో కొంతమంది మహిళలు అపహరణకు గురయ్యారని స్వయంగా తమిళనాడు పోలీసులు హైకోర్టు దృష్టికి తీసుకెళ్లిన సంఘటనలో చాలా ఉన్నాయి.2022లో జగ్గీ వాసుదేవ్ సేవ్ సాయిల్ అనే నినాదంతో 27 దేశాల్లో 30 వేల కిలోమీటర్ల యాత్ర చేశారు. భారతదేశానికి తిరిగివచ్చారు. ఓ ప్రైవేట్ ఛానల్ ఆయనను ఇంటర్వ్యూ చేసింది. సేవ్ సాయిల్ పేరుతో మీరు చేస్తున్న యాత్ర బాగుందని చెప్పిన ఆ టీవీ ఛానల్.. ఎటువంటి పర్యావరణ అనుమతులు లేకుండానే మీరు ఈషా ఫౌండేషన్ భవనాలు ఎందుకు నిర్మించాలని ప్రశ్నించింది. ఆ ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పకపోగా.. దేశంలో చట్టాలు లేవా అంటూ వ్యాఖ్యానించారు. అనంతరం ఆ టీవీ ఛానల్ విలేఖరి మరో ప్రశ్న వేయగా.. ష్ అంటూ సద్గురు చిరాకును వ్యక్తం చేశారు. ఈషా ఫౌండేషన్ కార్యాలయంలో ఆరుగురు మహిళలు అదృశ్యం అయ్యారట. 2016 తర్వాత ఆ మహిళను కనిపించడం లేదని తమిళనాడు పోలీసులు హైకోర్టుకు విన్నవించారు. గత ఏడాది మార్చిలో తన సోదరుడు 46 సంవత్సరాల గణేషన్ ఈషా ఫౌండేషన్ కార్యాలయం నుంచి కనిపించకుండా వెళ్లాడని తిరుమలై అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించాడు. దీంతో కోర్టు ఆదేశాలతో పోలీసులు విచారణ నిర్వహించగా.. అసలు విషయం వెలుగులోకి వచ్చింది.జగ్గీ వాసుదేవ్ తన యూట్యూబ్ వీడియోల ద్వారా రకరకాల విషయాలను చెబుతుంటారు. ఇటీవల గ్రహణానికి సంబంధించి ఒక విషయాన్ని వెల్లడించారు. చంద్రగ్రహణం సమయంలో ఆహారం కలుషితమవుతుందని ఆయన చెప్పడం సంచలనంగా మారింది. జగ్గీ వాసుదేవ్ భార్యా మరణం విషయంలోనూ అనేక సందేహాలు ఉన్నాయి. వాసుదేవ్ భార్య 997 జనవరి 23న చనిపోయారు. అయితే ఆయన తన భార్య మరణాన్ని మహా సమాధిగా పేర్కొన్నారు. మహా సమాధి అంటే ఒక వ్యక్తి తనకు తానుగా శరీరాన్ని విడిచిపెట్టే విధానం. అయితే మన దేశంలో మహా సమాధి పొందిన వ్యక్తిని ఎవరూ దానం చేయలేదు. ఒకవేళ మహా సమాధి ఒక వ్యక్తి పొందితే.. ఆ వ్యక్తిని సమాధి మాత్రమే చేస్తారు.. గతంలో కల్కి భగవాన్ ఆశ్రమంలోనూ ఇలాంటి ఘటనలే చోటు చేసుకున్నాయి. అప్పట్లో ఆశ్రమంలో ఉన్నవారు పోలీసులు తనిఖీలు చేసినప్పుడు ఇలాంటి సమాధానాలు చెప్పారు. చూడబోతే ఈషా ఫౌండేషన్ కార్యాలయంలో జరుగుతున్న వ్యవహారాలు సంచలనంగా మారే అవకాశం కనిపిస్తోంది. ఫౌండేషన్ కార్యాలయంలో రకరకాల యోగాలు, ఇతర అభ్యసన ప్రక్రియల గురించి మాత్రమే చెబుతున్నారని అక్కడ ఉండే వారు అంటున్నారు. అయితే అక్కడ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు సాగుతున్నాయని కొంతమంది ఆరోపిస్తున్నారు. హైకోర్టు ఆదేశాలు జారీ చేయడంతో తమిళనాడు పోలీసులు అక్కడ సోదాలు చేస్తున్నారు. ఒకవేళ పోలీసులు అనుకున్నట్టుగా అక్కడ ఏదైనా దొరికితే.. జగ్గీ వాసుదేవ్ పై కచ్చితంగా చర్యలు ఉంటాయని ప్రచారం జరుగుతున్నది.అయితే సద్గురు తన భార్య కంటే భారతీ అనే మహిళతోనే ఎక్కువసేపు ఉండేవారట. ఈ విషయాన్ని అరుంధతి సుబ్రహ్మణ్యం అనే మహిళ సద్గురు మోర్ దెన్ లైఫ్ అనే పుస్తకంలో రాశారు. ఇక ఈషా ఫౌండేషన్ వెబ్ సైట్ లో అనేక వస్తువులను విక్రయిస్తుంటారు. అయితే అవి అత్యంత ఖరీదుగా ఉంటాయి. జగ్గీ వాసుదేవ్ పాదాల ఫోటో ఫ్రేమ్ 3200 అంటే.. ఆ వెబ్సైట్ ఆధారంగా ఏం జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. అక్కడ ఒక రుద్రాక్ష ఖరీదు 10,000 దాకా ఉంటుంది. జగ్గీ వాసుదేవ్ తన కుమార్తెకు వివాహం చేశారు. కానీ చాలామంది యువతలను సన్యాసం తీసుకోవాలని ప్రోత్సహించారు.. ఇదే విషయాన్ని మద్రాస్ హైకోర్టు ప్రముఖంగా ప్రస్తావించింది..

# కంటి చూపును కాపాడే ఆహారాలు ఇవి..!

## చేపలు, కోడిగుడ్లు మంచివి

## క్యారెట్లు, పాలకూర, బాదం గింజలు తీసుకోవచ్చు

## వీటిల్లో కంటిని కాపాడే ఇంగ్రెడియంట్లు

సర్వేంద్రియానాం నయనం ప్రధానం. మన శరీరంలో కళ్లకు ప్రాధాన్యం ఎంతో ఉంటుంది. కావాల్సిన పోషకాలు అందేలా చూసుకుంటే చాలు.. కంటి చూపును జాగ్రత్తగా కాపాడుకోవచ్చు. అలాగే, కంటి నరాలపై ఒత్తిడి లేకుండా చూసుకోవాలి. మధుమేహం, బీపీ ఉన్న వారు వాటిని నియంత్రణలో పెట్టుకుని, పోషకాహారం అందించడం ద్వారా కంటిచూపు దెబ్బతినకుండా చూసుకోవచ్చు. పోషకాలంటే విటమిన్ ఏ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అందించాలి.

కంటి చూపు ఎందుకు తగ్గుతుంది? అనే దానికి వయసు పెరగడం ఒక కారణం. ఫోన్లు, కంప్యూటర్ల స్క్రీన్లను గంటల తరబడి చూస్తుంటే కంటికి విశ్రాంతి తగ్గి, నష్టం జరుగుతుంది. ఇవి కాకుండా ఒత్తిడి, పోషకాల లేమితోనూ కంటి చూపు మసకబారుతుంది.

**చేపలు**

కంటికి చేపలు ఎంతో మంచి చేస్తాయి. చేపల్లోనూ సాల్మన్ రకం మంచివి. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వులు. కనుక ఇవి చెడు కొవ్వులను తగ్గిస్తాయి. కళ్లు పొడిబారిపోకుండా, రెటీనాకు మేలు చేస్తాయి.

**బాదం గింజలు**

ఆల్మండ్స్ లో విటమిన్ ఈ తగినంత ఉంటుంది. ఇది కంటికి రక్షణనిస్తుంది. వయసు మీరడం వల్ల వచ్చే మాక్యులర్ డీజనరేషన్ నుంచి కాపాడుతుంది. అయితే, రోజులో బాదం గింజలను ఎక్కువ కాకుండా తీసుకోవాలి. అంటే ఒకేసారి మితిమీరి తినకూడదు.

**గుడ్లు**

కోడి గుడ్లలో విటమన్ ఏ, లూటిన్, జియాక్సాంతిన్, జింక్ ఉంటాయి. విటమిన్ ఏ కంటి



కార్నియాకు ఎంతో అవసరం. కంటిలో కనిపించే ఉపరితలాన్ని కార్నియాగా పేర్కొంటారు. లూటిన్, జియాక్సాంతిన్ కంటికి సమస్యలు రాకుండా రక్షణనిస్తాయి. రెటీనా ఆరోగ్యానికి జింక్ సాయపడుతుంది.

లూటిన్, జియాక్సాంతిన్ ను మన శరీరం తయారు చేసుకోలేదు. పాలకూరలోనూ ఇవి లభిస్తాయి.

**క్యారెట్లు**

క్యారెట్లలోనూ విటమిన్ ఏ పుష్కలంగా లభిస్తుంది. పైన చెప్పుకున్న ప్రయోజనాలకు అదనంగా, ఇన్ఫెక్షన్ల నుంచి కూడా విటమిన్ ఏ రక్షణనిస్తుంది.

నానబెట్టిన బాదం గింజలను రోజూ ఉదయం తినాలి
పొద్దున్నే నిమ్మరసం కలిపిన నీరు తాగాలి
స్ట్రెచింగ్ వ్యాయామాలతో నూ మంచి ఫలితాలు



# ఇలా చేస్తే.. జీర్ణక్రియకు తిరుగుండదు!

నేడు మారిన జీవనశైలి వల్ల ఎంతో మంది జీర్ణ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు. మన జీర్ణ వ్యవస్థ శరీరానికి కావాల్సిన ముఖ్యమైన పోషకాలను సంగ్రహిస్తుంది. వ్యర్థాలను తొలగిస్తుంది. నోటి నుంచి పేగుల వరకు ఈ వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యం ఉంది. కడుపులో అసౌకర్యం, జీర్ణ సమస్యలతో తిన్నది వంటికి కూడా పట్టదు. బరువు తగ్గుతారు. ఈ సమస్యల నుంచి బయట పడేందుకు, జీర్ణశక్తిని పెంచుకునే ఉపాయాలు ఉన్నాయి.

**బాదం గింజలు**

బాదం గింజల్లో మంచి పోషకాలు ఉంటాయని తెలిసిందే. విటమిన్ ఈ, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్, ప్రొటీన్, ముఖ్యమైన కెమికల్స్, ఫ్లావనాయిడ్, మినరల్స్ ఉంటాయి. మంచి కొలెస్ట్రాల్ కు కారణమవుతుంది. చెడు కొలెస్ట్రాల్, రక్తపోటును తగ్గిస్తుంది. దీంతో గుండె కు కూడా రక్షణ ఏర్పడుతుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్ లో ప్రచురితమైన తాజా అధ్యయనం ఫలితాల ప్రకారం.. ప్రతి రోజూ బాదం తినడం వల్ల బ్యుటిరేట్ సింథసిస్ ప్రక్రియ మెరుగుపడుతుందని తెలిసింది. ఇది షార్ట్ చైన్ ఫ్యాటీ యాసిడ్. దీనివల్ల పేగుల ఆరోగ్యం బలపడుతుంది. పైగా బాదంలో ఉండే ఫైబర్ కూడా జీర్ణవ్యవస్థకు మంచి చేస్తుంది.

**నిమ్మరసం కలిపిన నీరు**

మనలో ఎక్కువ మందికి ఉదయం నిద్ర లేవగానే టీ లేదా కాఫీ తాగే అలవాటు ఉంటుంది. కానీ దీనికి బదులు నిమ్మరసం కలిపిన నీరు తాగి చూడండి. ఇది జీర్ణ వ్యవస్థకు ప్రేరణనిస్తుంది. కడుపుబ్బరం, కడుపులో మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎందుకంటే నిమ్మరసం కడుపులోకి వెళ్లిన తర్వాత అక్కడి నుంచి టాక్సిన్లను బయటకు పంపిస్తుంది. నిమ్మలో ఉండే అసిడిటీ జీర్ణ రసాలను ఉత్పత్తయ్యేలా చేస్తుంది. దీంతో తీసుకున్న ఆహారం కూడా చక్కగా జీర్ణమవుతుంది.

**వ్యాయామం**

ఉదయం వేళ వ్యాయామం మరో ముఖ్యమైన అంశం. స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయాలి. యోగా చేసుకోవచ్చు. రక్త ప్రసరణ పెరిగేలా వేగంగా నడవడం, ఏరోబిక్ వ్యాయామాలు, లేదంటే కాళ్లూ, చేతులను కదిలించేవి అయినా చేసుకోవచ్చు. దీనివల్ల కూడా జీర్ణశక్తి బలపడుతుంది. ముక్కు ద్వారా దీర్ఘ శ్వాస తీసుకుని నోటి ద్వారా విడుదల చేసేదీ అనుసరించొచ్చు.

# ప్రగ్యా స్టన్నింగ్ బికినీ.. ఇలా ఎప్పుడైనా చూశారా..



**ప్రగ్యా ఏంజెల్ కంటే తక్కువ కాదు**



ప్రగ్యా జైస్వాల్ టాలీవుడ్‌లో తన అందం, నటనతో ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుంది. కానీ ఆమె కెరీర్ లో కొన్ని సినిమాలు మంచి విజయాలు సాధించినప్పటికీ, ఆమెకు సరైన క్రేజ్ అందలేదని స్పష్టంగా తెలుస్తోంది. 2015లో కంచె సినిమా ద్వారా బాలీవుడ్ నుంచి టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన ప్రగ్యా, ఆ సినిమాలో తన నటనతో ప్రేక్షకుల హృదయాలను దోచుకుంది. ఈ సినిమా ఆమెకు మంచి పేరు తెచ్చిపెట్టింది, అలాగే అవార్డులు కూడా అందించింది. అయితే, ఆమెకు ఆ తర్వాతి సినిమాల్లో అదే స్థాయి విజయాలు అందలేకపోయాయి. గుంటూరోడు, నక్షత్రం, జయ జానకి నాయక వంటి చిత్రాల్లో నటించినప్పటికీ, ఆమెకు సరైన బ్రేక్ మాత్రం అందలేదు. 2021లో బాలకృష్ణతో చేసిన అఖండ సినిమా ఆమె కెరీర్‌కు మరోసారి బూస్ట్ ఇచ్చింది.

ఈ సినిమా సెన్సేషన్ క్రియేట్ చేసినప్పటికీ, ఆమెకు తరువాత పెద్దగా అవకాశాలు లభించలేదు. ముఖ్యంగా సన్నాఫ్ ఇండియా వంటి సినిమాలు విజయవంతం కాకపోవడంతో ఆమెకు అవకాశాలు తగ్గాయి. ప్రగ్యా కెరీర్‌లో వచ్చిన ఫ్లాపులు ఆమె గ్లామర్ క్రేజ్ ను మాత్రం ఏ విధంగానూ తగ్గించలేదు. ఎప్పటికప్పుడు కొత్త ఫోటోషూట్లలో, సోషల్ మీడియాలో ఆమె తన అందంతో ఫాలోవర్స్ ను ఆకర్షిస్తోంది. రీసెంట్‌గా ఆమె బికినిలో స్టైలిష్ లుక్ తో సరికొత్త గ్లామర్ ట్రీట్ ఇచ్చింది. సోషల్ మీడియాలో ఆమె ఫాలోవర్స్ "ప్రగ్యా అందంలో ఏం తక్కువ" అని ప్రశంసిస్తూ, ఆమెకు సరైన బ్రేక్ వస్తే టాప్ లిస్ట్ లో ఉండేది అని భావిస్తున్నారు. ప్రస్తుతం ప్రగ్యా జైస్వాల్ తెలుగు సినిమాల్లో అవకాశాల కోసం ఎదురుచూస్తున్నప్పటికీ, తమిళంలో మరియు బాలీవుడ్‌లో మాత్రం అందుకు భిన్నంగా ఆమెకు అవకాశాలు పెరుగుతున్నాయి. బాలీవుడ్‌లో ఒక హిందీ సినిమా ప్రాజెక్ట్ చేస్తోందట, అలాగే తమిళంలో మరో సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్ వినిపిస్తోంది.



**రష్మీ గౌతమ్ ఎరుపు రంగులో అద్భుతంగా ఉంది**

# బెడ్ పై జాన్వీ అలా.. అదిరిపోయేలా..



బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్.. త్వరలో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తున్న విషయం అందరికీ తెలిసిందే. స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ సరసన దేవర మూవీలో నటిస్తోంది అమ్మడు. పక్కా పల్లెటూరి అమ్మాయి తంగం పాత్రలో సందడి చేయనుంది. ఇప్పటి మూవీ నుంచి రిలీజ్ అయిన ఆమె పోస్టర్స్, చిందేసిన సాంగ్స్ బాగా ఆకట్టుకున్నాయి. తారక్, జాన్వీ జోడీకి అప్పుడే మంచి మార్కులు పడిపోయాయి. చుట్టమల్లే సాంగ్ అయితే యూట్యూబ్ లో సంచలనాలు సృష్టిస్తోంది. ఆరోపణలు ఎదుర్కొన్న వారంతా గెటౌట్! భారీ వ్యూస్ తో దూసుకుపోతోంది. దీంతో జాన్వీ అందచందాలను తెగ పొగడేస్తున్నారు సినీ ప్రియులు. ఇంకా దేవర మూవీ సెట్స్ పై ఉండగానే.. మరో స్టార్ హీరో రామ్ చరణ్ మూవీలో జాన్వీ ఛాన్స్ దక్కించుకున్న విషయం తెలిసిందే. ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు, చరణ్ కాంబోలో రానున్న మూవీలో హీరోయిన్ గా నటించనుంది. ఇప్పటికే హైదరాబాద్ లో పూజా కార్యక్రమాలు జరగ్గా.. త్వరలోనే షూటింగ్ స్టార్ట్ కానుంది. ఫస్ట్ షెడ్యూల్ లో జాన్వీ కూడా పాల్గొనుందని టాక్ నడుస్తోంది. %సూశ్రీంశీ =ఝుఎ% – కుమారుడు వచ్చిన ఆనందంలో స్టార్ ప్లేయర్! దివంగత నటి శ్రీదేవి కుమార్తెగా సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన జాన్వీ కపూర్.. విభిన్న పాత్రలు పోషిస్తూ సినీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. డెబ్యూ ధడక్ మూవీతో మంచి సక్సెస్ అందుకున్న బ్యూటీ.. ఆ తర్వాత వరుస అవకాశాలు అందుకుంటోంది. ఆమె నటించిన ఎక్కువ సినిమాలు ఓటీటీల్లోనే రిలీజ్ అయ్యాయి. టాలెంట్ తో పాటు అందచందాలతో అందరినీ మెస్మరైజ్ చేస్తోంది. ఇండస్ట్రీలో చెరగని ముద్ర వేసుకునేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తోంది జాన్వీ కపూర్. %సూశ్రీంశీ =ఝుఎ% – బాలీవుడ్ చిత్రాల్లో హిందూ వ్యతిరేకతకు కారణం? అయితే కెరీర్ పరంగా ఎంత బిజీగా ఉన్నా.. సోషల్ మీడియాలో యమా యాక్టివ్ గా ఉంటోంది అమ్మడు. ఎప్పటికప్పుడు కొత్త పిక్స్ షేర్ చేస్తూ సందడి చేస్తుంటోంది. అటు చీరల్లో.. ఇటు మోడ్రన్ ఔట్ ఫిట్స్ లో అందాలు ఆరబోస్తుంటోంది. తన లుక్స్ తో కుర్రకార్రును కవ్విస్తుంటోంది. నెట్టింట హీటు పుట్టించడంలో తనే రూటే సపరేట్ అన్నట్లు మెప్పిస్తుంటోంది. గ్లామర్ డోస్ పెంచేసి తగ్గేదేలే అన్నట్లు అలరిస్తుంటోంది. రీసెంట్ గా జాన్వీకి చెందిన ఓ పిక్.. నెట్టింట తెగ చక్కర్లు కొడుతోంది. %సూశ్రీంశీ =ఝుఎ% – 'సరిపోదా శనివారం' కంటే 'అంటే..' ఎక్కువ ఇష్టం అందులో జాన్వీ ఓ రేంజ్ లో ఉంది. బ్లాక్ కలర్ షైనింగ్ డ్రెస్ వేసుకున్న అమ్మడు.. బెడ్ పై అదిరిపోయే పోజు ఇచ్చింది. హెయిర్ లీవ్ చేసి తన లుక్స్ తో ఫ్లాట్ చేసేసింది. తన వయ్యారంతో మైండ్ బ్లాక్ చేసేసింది. ప్రస్తుతం ఈ పిక్ నెట్టింట వైరల్ గా మారగా.. నెటిజన్లు లైకుల వర్షం కురిపిస్తున్నారు. పిక్ అదుర్స్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. జాన్వీ.. అందానికి పర్యాయపదమంటూ కొనియాడుతున్నారు. గ్లామరస్ క్వీన్ అంటూ ఆకాశానికెత్తేస్తున్నారు.